
www.prajadeevena.com
# ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...
నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 169 | ఆదివారం | 19 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ₹5

మనసులో అశాంతి, బుద్ధిలో ఏకీ భావం మరియు వైరుధ్యం, శరీరం లో సుఖం మరియు అసౌకర్యం వీ టన్నింటికీ అతీతులు మీరు. విశ్వా సం ఒక గొప్ప సంపద. అది మీకు తక్షణమే బలాన్నిస్తుంది."అందరి నుండి దృష్టిని ఆకర్షించడానికి ప్ర యత్నించడం మానుకోండి. మన స్ఫూర్తిగా మంచి పని చేయడంపై దృష్టి సారించండి.సమయం వచ్చి నప్పుడు, మీకు తగిన గుర్తింపు ల భిస్తుంది. ద్వంద్వత్వం నుండి ఏ క త్వానికి మీరు పయనించే మార్గం ఇదే.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ






## రేపే రెండో విడత రైతు భరోసా

45,11,947 మంది రైతుల ఖాతాల్లో రూ.2,063 కోట్లు జమ

2 విడతల్లో కలిపి రైతులకు రూ.5,653 కోట్ల సాయం

భూపాలపల్లి జిల్లా కాటారం బహిరంగ సభలో నిధులు విడుదల చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మొదట మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన, తర్వాత సభకు

02

# నారీశక్తి భ్రూణహత్య

# ఆపాపం ఆనలుగురిదే

## మహిళా మణులు మమ్మల్ని క్షమించండి



మహిళా బిల్లుపై మేం నిజాయతీగా చేసిన ప్రయత్నాన్ని ఆ పార్టీలు భ్రూణ హత్య చేశాయి

మహిళా బిల్లు వీగిపోయాక ప్రతిపక్ష సభ్యులు ఆనందంతో బల్లలు చరిచారు.. బాధ కలిగింది

అది మహిళల ఆత్మగౌరవంపై జరిగిన దాడి

ఈ తీరును మహిళాలోకం మరవదు.. శిక్షిస్తుంది

అన్ని రాష్ట్రాలకు 50% సీట్లు పెంచుతామన్నాం

అయినా విభజన రాజకీయాలను రెచ్చగొట్టేందుకు ప్రతిపక్షాల ప్రయత్నం

కాంగ్రెస్ ఉనికి కోల్పోతోంది.. పరాన్న జీవిలా ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి బతుకుతోంది

బిల్లు వీగినంత మాత్రాన ఓడినట్టు కాదు: మోదీ

కోటాకు అడ్డంకులన్నీ తొలగిస్తామని హామీ

జాతిని ఉద్దేశించి 30 నిమిషాల ప్రసంగం

భారత నారీ శక్తిని ఎదగనీయకుండా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. ప్రతిపక్షాలు కుటిల రాజకీయాలతో దేశ మహిళల కలలను కల్లలు చేశాయని మండిపడ్డారు. వారి తీరుపట్ల భారత మహిళలకు తాను క్షమాపణ చెబుతున్నట్లు పేర్కొన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోయిన నేపథ్యంలో మోదీ శనివారం జాతినుద్దేశించి 30 నిమిషాల పాటు ఉద్వేగంగా ప్రసంగించారు.

04



## మహిళాబిల్లు మళ్లెప్పుడు తెచ్చినా మద్దతిస్తాం

రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

ప్రతిపక్షాలు ఓడించింది బీజేపీ దురుద్దేశాలనే

ప్రొరేటా పద్ధతి డీలిమిటేషన్‌తో రాష్ట్రాల మధ్య అంతరం

బిల్లుల విషయంలో బీజేపీ, మోదీకి నిజాయితీ లేదు

నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశాలు జరపాలి

న్యూఢిల్లీ మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ:** దేశంలో మూడొంతుల మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చివేయాలని, అన్ని వర్గాల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ భావిస్తోందని అందుకే చార్ సౌ పార్ (400 సీట్లకు మించి) నినాదంతో 2024 ఎన్నికలకు వెళ్లారు, ఆఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగ మార్పుతో పాటు, రిజర్వేషన్లు తొలగించాలని బీజేపీ భావించగా ప్రజలు జాగృతమై 240 సీట్లకే బీజేపీని పరిమితం చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయాలంటే బీజేపీకి 2/3 వంతుల మెజారిటీ కావాలని, ఇప్పుడు మహిళా

మిగతా 2 లో



## వడివడిగా వడదెబ్బ మరణాలు

కెరిమెరిలో గరిష్టంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత

ఈ సీజన్‌లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు ప్రభావం

రాష్ట్రమంతా 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు



## 543 సీట్లతోనే మహిళా కోటా..

### అలా ఇచ్చేటట్లయితే మేం మద్దతిస్తాం

2029 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే డీలిమిటేషన్ బిల్లు

బిల్లు నెగ్గితే తమ ఘనత.. ఓడితే ప్రతిపక్షాలే కారణమని చెప్పవచ్చనుకున్నారు.. ప్రజలు వాస్తవాలు గ్రహించారు

కేంద్రం ఎత్తుగడలు ఇక పనిచేయవు: ప్రియాంకాగాంధీ



## దేశాన్ని అమ్మేసిన మోదీ!

ట్రంప్ నియంత్రణలో పాలన.. దీనికి కారణం ఎప్‌స్టీన్ ఫైల్సే

ఆయన దూకమంటే దూకుతారు.. పడుకోమంటే పడుకుంటారు

మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోంది

రాహుల్ వ్యాఖ్యలు



02

బయ్యారం ఉక్కుపరిశ్రమ

## ఏర్పాటు చేయండి

కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సీఎం రేవంత్



## హోర్ముజ్‌లో భారత్‌కు

# చేదు అనుభవం

## హోర్ముజ్ మళ్లీ మూత

తెరిచిన కొన్ని గంటల్లోనే మూసేసిన ఇరాన్

ఇరాన్ పోర్టులపై అమెరికా దిగ్బంధంతో మళ్లీ మొదటికి వచ్చిన పరిస్థితి

భారత ట్యాంకర్లపై ఇరాన్ బలగాల కాల్పులు

ఆ దేశ రాయబారిని పిలిచి భారత్ నిరసన

04

## త్వరలో మామునూరుకు ముహూర్తం



ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై నివేదిక రూపొందించాలి

3 విమానాశ్రయాల నిర్మాణాలపై సమీక్ష సందర్భంగా అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

02



## జగిత్యాల నుంచే

# జంగ్ సైరన్

కేసీఆర్‌ను సీఎం చేయడానికి కదం తొక్కుతాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమవుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్‌ను సీఎంను చేసేందుకు ఇక్కడి నుంచే కదం తొక్కుతామని శనివారం మీడియాతో చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతోందన్నారు.

03

# మహిళాబిల్లు మళ్లెప్పుడు తెచ్చినా మద్దతిస్తాం

మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు బిల్లుల ముసుగులో రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ మరోసారి చేసిన ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ, ఇతర విపక్షాలు కలిసి ఓడించాయని సీఎం అన్నారు. బిల్లులు వీగిపోవడం కేవలం కేంద్రంలోని అధికార పార్టీ ఓటమే కాదు బీజేపీ చిత్తశుద్ధి కూడా అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చిత్తశుద్ధి సరిగా లేనందునే రాజ్యాంగ సవరణబిల్లు వీగిపోయిందన్నారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది బీజేపీ ప్రభుత్వ దురుద్దేశమేనన్నారు. ఈ బిల్లులు వీగిపోవడానికి కారణమైన నేతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో శనివారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడారు.

ప్రస్తుతం లోక్ సభలో ఉన్న 543 సీట్లలో 1/3 వంతు సీట్లు, రాష్ట్రాల శాసనసభల్లో 1/3 వంతు సీట్లు మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మహిళా రిజర్వేషన్లపై సోమవారం వరకు కొత్త చట్టాలను రూపొందించి పార్లమెంట్ ముందుకు తీసుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలా బిల్లు తెస్తే ఇండియా కూటమితో కలిపి 2023 మాదిరిగా ఆ బిల్లుకు తాము మద్దతు ఇస్తామని, సోమవారం బిల్ పాస్ చేసుకొని మంగళవారం నుంచే ఈ చట్టాన్ని అమలు చేయవచ్చని సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, నిపుణులతో చర్చించాలని, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలు తెలుసుకోవాలని, ప్రతి లోక్‌సభ నియోజక వర్గం పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి జాతీయ ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయా రాష్ట్రాలతో సంప్రదించి శాసనసభల్లో స్థానాల సంఖ్య పెంచవచ్చని సీఎం అన్నారు.

రాజ్యాంగాన్ని మార్చుతానంటే దేశ ప్రజలు ఒప్పుకోరని, దీంతో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని మేం యోచిస్తే దానిని కాంగ్రెస్ అడ్డుకుందని తమను బద్నాం చేసే పనిలో మోదీ, బీజేపీ పడ్డాయని సీఎం విమర్శించారు. అందులో భాగంగానే ఆందోళనలు చేపట్టారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధి చాటుకోవాలని, సరైన పద్ధతిలో బిల్లులు తయారు చేయాలని సీఎం సూచించారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది మోదీ అహంకారం తప్ప మరొకటి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి దేశం మొదటి ప్రాధాన్యత అని, ఆ తర్వాత ప్రజలు, చివరగా పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రం తొలుత పార్టీ, తర్వాత సొంత విషయాలు, ఆతర్వాతే దేశమని సీఎం అన్నారు. ఉత్తర, దక్షిణాల మధ్య అంతరాలు సృష్టించి అడ్డుగోడలు పెట్టొదని మోదీ, బీజేపీకి సీఎం హితవు పలికారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాలు భాగమేనని, దేశంలోనే దక్షిణాది ప్రజలు బతుకుతున్నారని, దేశసేవలో తాము ఎవరికన్నా తక్కువ కాదని, దేశాన్ని కాపాడుకోవడం తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ చిత్తశుద్ధి ఏమిటో తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 2011 జనాభా లెక్కలు, ఇతర డేటా ఎన్నికల కమిషన్ దగ్గర ఉన్నాయన్నారు. 2009లో డీలిమిటేషన్ జరిగిందని, ఆ లెక్కలతో ఆగష్టు15, 2026 లోపు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించవచ్చని సీఎం అన్నారు. ఆ రిజర్వేషన్లతో ప్రధాన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే ఎన్నికల్లో అమలు చేయవచ్చన్నారు. ఆ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తే తెలంగాణ సీఎంగా తాను బాధ్యత తీసుకొని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, పినరయి విజయన్, సిద్ధరామయ్య, చంద్ర బాబు నాయుడు, పుదుచ్చేరి సీఎం రంగసామిలతో చర్చలు జరుపుతానని సీఎం తెలిపారు.

ఇండియా కూటమి నేతల మద్దతు కూడగతానని చెప్పారు. 2023 లో పాస్ అయిన బిల్లులో సవరణలు చేయాలనుకుంటే ఒక చిన్న మార్పుతో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందని సీఎంరేవంత్ రెడ్డి అన్నారు. కానీ బీజేపీ ఉద్దేశం రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయడమేనని, పార్లమెంట్ వేదికగా జరిగిన ఈ తీరును 140 కోట్ల మంది దేశ ప్రజలు చూశారన్నారు. దేశ భవిష్యత్‌ను, సమగ్రతను బలహీనపర్చేలా దేశ రాజకీయ చిత్రపటాన్నే మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం తీసుకువచ్చిందని, దానిని ప్రతిపక్ష పార్టీలు ఓడించాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్షాలు అడ్డుకున్నది ప్రమాదకరమైన నియోజకవర్గాల పునర్విభజననే తప్ప మరేం కాదన్నారు. ప్రతిపక్షాలు నిలువరించింది ఓడించింది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాన్నేనని సీఎం స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నిజాయితీ లేదనిసీఎం విమర్శించారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసిందన్నారు. తమకు గంట సమయం ఇస్తే బిల్లును మార్చి వేస్తామని అమిత్ షా అన్నారని సోమవారం వరకు సమయం ఉందని, ప్రస్తుతం ఉన్న 543 సీట్లతోనే బీజేపీ మహిళా బిల్లు తీసుకువస్తే మంగళవారమే పాస్ చేస్తామని తెలిపారు.



బీజేపీ తెచ్చిన డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను రాజకీయంగా దెబ్బతీసే డీలిమిటేషన్ అని, దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే డీలిమిటేషన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విధానాల ఆధారంగా దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందన్నారు. దేశానికి విధేయంగా వ్యవహరించిన దక్షిణాది రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి జరిమానా విధిస్తామనడం ఏవిధంగా సరైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తల్లిని చంపి బిడ్డను రక్షించారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర విభజనపై పలుమార్లు ద్వేషం చూపారని, ఇప్పుడు ఆయన బాటలోనే ఎంపీ తేజస్వీ సూర్య పయనిస్తున్నారని సీఎం మండిపడ్డారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ మోదీ దృష్టిని ఆకర్షించి ప్రమోషన్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారనే తప్ప ప్రజల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని సీఎం విమర్శించారు. తాను సూచించిన విధానం కిషన్ రెడ్డికి నచ్చకపోతే ప్రత్యామ్నాయం ఏమిటో చెప్పాలే తప్ప ఎదురుదాడి చేయడమేమిటని సీఎం ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ఏ ఒక్కరూ ప్రశ్నించలేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అగ్రరాజ్యం అమెరికాలో ఓటు హక్కు కోసం మహిళలు 150 సంవత్సరాలు పోరాడారని, కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దేశానికి మహిళా రాష్ట్రపతి, ప్రధానమంత్రిలను కాంగ్రెస్ అందించిందని, లోక్ సభ స్పీకర్‌గా, అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రులుగా మహిళలను కాంగ్రెస్ పార్టీ చేసిందని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్ర్యానికి పూర్వమే మహిళలు అధ్యక్షులుగా ఎన్నికయ్యారని, స్వాతంత్ర్యనంతరం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ అధ్యక్షులుగా సేవలందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సోనియా గాంధీ సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశారని సీఎం తెలిపారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని ఫలితమే ఇప్పుడు దేశంలో పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం 50 శాతానికి చేరుకుందన్నారు. 1980లో ఏర్పడిన బీజేపీకి ఇప్పటి వరకు 15 మంది అధ్యక్షులైతే అందులో ఒక్కరూ కూడా మహిళ లేరని సీఎం తెలిపారు. అద్వాణీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లు రెండు మూడు సార్లు అధ్యక్షులయ్యారని, కానీ ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదన్నారు. అలాంటి బీజేపీ మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీనిఎలా విమర్శిస్తుందని సీఎం ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేష్ షెట్కార్, బలరాం నాయక్, విప్‌లు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి,తూడి మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అల్పాహార విందులో సీఎం

### పలువురు కేంద్రమంత్రులు, ఎన్డీఏ ఎంపీల హాజరు

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఆత్మీయ అల్పాహార విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. శనివారం ఉదయం ఢిల్లీలోని కేంద్రమంత్రి అధికారిక నివాసంలో ఈ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. రేవంత్ రెడ్డి రాకతో కేంద్రమంత్రి నివాసం సందడిగా మారింది. అక్కడికి వచ్చిన కేంద్రమంత్రులు కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుతోపాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో రేవంత్ రెడ్డి ముచ్చటించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, సమన్వయం, కేంద్ర ప్రభుత్వ సహకారం వంటి పలు కీలక విషయాలపై చర్చించారు. కాగా, బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ సైతం రేవంత్ రెడ్డితో ఒకే టేబుల్‌పై కనిపించారు. అలాగే, అక్కడికి వచ్చిన ప్రజాప్రతినిధులతో పాటు వారి కుటుంబ సభ్యులు రేవంత్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. దాదాపు గంటసేపు రేవంత్ కేంద్రమంత్రి నివాసంలో ఉండడం గమనార్హం.

## బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయండి

### కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సీఎం రేవంత్

**ప్రజా దీవెన, న్యూ ఢిల్లీ:** బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ (ఉక్కు పరిశ్రమ) ఏర్పాటు చేయాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉక్కు కొరత తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు కలుగుతుందని తెలిపారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మలతో ముఖ్యమంత్రి ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను కేంద్ర మంత్రులకు వివరించారు. తెలంగాణలో పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను కోరుతూ ఈ సందర్భంగా వినతిపత్రం అందించారు. అందుబాటులో ఉన్న సాంకేతికత, భారీ పరిశ్రమలు, పారిశ్రామిక ఉత్పత్తికి ఉన్న అనుకూలతల వలన దేశ పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యాలకు హైదరాబాద్ కేంద్రంగా నిలవగలదని వివరించారు. హైదరాబాద్ లో హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్, ఆటో, రక్షణ రంగాలకు అవసరమైన ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. అలాగే మెషిన్ టూల్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక పరికరాల తయారీకి ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను 2034 నాటికి కాలుష్యం లేని నెట్ జీరో నగరంగా మార్చే లక్ష్యంతో వాహనాలను ఈవీలుగా మార్చేందుకు సహకరించాలని కోరారు. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలునేర్పే జాతీయ స్థాయి సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.



# రేపే రెండో విడత రైతు భరోసా

**45,11,947 మంది రైతుల ఖాతాల్లో రూ.2,063 కోట్లు జమ**

**2 విడతల్లో కలిపి రైతులకు రూ.5,653 కోట్ల సాయం**

**భూపాలపల్లి జిల్లా కాటారం బహిరంగ సభలో నిధులు విడుదల చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**మొదట మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన, తర్వాత సభకు**




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** యాసంగి రెండో విడత రైతు భరోసా నిధుల విడుదలకు రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. సీఎం రేవంత్ సోమవారం ఈ నిధులను విడుదల చేయనున్నారు. రెండో విడత కింద 45,11,947 మంది రైతుల ఖాతాల్లో రూ. 2,063 కోట్లు జమ కానున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారంలో జరిగే బహిరంగ సభ నుంచే సీఎం ఈ నిధులను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో 73 లక్షల మంది రైతులు ఉన్నారు. యాసంగి రైతు భరోసా సాయం కింద మార్చి 23న ప్రతి రైతుకూ ఒక్కో ఎకరానికీ రూ. 6వేల చొప్పున దాదాపు రూ. 3,590 కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇప్పుడు రెండో విడత కింద దాదాపు 36.72 లక్షల ఎకరాలకు చెందిన అన్నదాతలకు రైతు భరోసా అందనుంది. రెండు విడతల్లో కలిపి రైతులకు మొత్తం రూ. 5,653 కోట్ల సాయం అందినట్లవుతుందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. మూడో విడత నిధులను వీలైనంత త్వరగా అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కాగా, సీఎం రేవంత్ సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించనున్నారు. తర్వాత అక్కడి నుంచి బయలుదేరి కాటారం బహిరంగ సభకు వెళ్లనున్నారు.

# తమిళనాడులో మళ్లీ డీఎంకే కూటమిదే అధికారం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తమిళనాడులో స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకే కూటమే మళ్లీ అధికారంలోకి రాబోతోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం తమిళనాడులోని రాణిపేట జిల్లాలో గల పండియనట్లూర్‌లో రాహుల్‌గాంధీ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడి జిల్లా కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశంలో మాట్లాడారు. తమిళనాడు అంటే కేవలం ఒక రాష్ట్రం కాదని, సామాజిక న్యాయానికి నిలువుటద్దమని భట్టి పేర్కొన్నారు. పెరియార్, అన్నాదురై, కరుణానిధి లాంటి మహనీయులు వేసిన పునాదులతో తమిళనాడులో సామాజిక న్యాయం బలంగా ఉందన్నారు. తెలంగాణ పథకాలను వివరిస్తూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. స్టాలిన్ అభివృద్ధి నినాదం, రాహుల్ గాంధీ ప్రేమ సందేశం కలిసి తమిళనాడును మరింత ముందుకు తీసుకెళ్తాయని భట్టి అన్నారు. తమిళ ప్రజలు వేసే ఓటు విభజన రాజకీయాలకు, నియంతృత్వానికి వ్యతిరేకంగా వినిపించే ప్రజాస్వామ్య గొంతుక అని ఆయన అభివర్ణించారు.



## 9 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలోని అదనపు ఎస్పీ స్థాయి 9 మంది ఐపీఎస్ అధికారులను సర్కారు బదిలీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం రాత్రి ఉత్తర్వులను జారీ చేశారు. ఆసిఫాబాద్ ఏఎస్పీ ఎస్.చిత్తరంజన్‌ను అదే జిల్లాలో అదనపు ఎస్పీ(అడ్మిన్)గా నియమించారు. కామారెడ్డి ఏఎస్పీ బొక్కా చైతన్యరెడ్డిని సంగారెడ్డి అదనపు ఎస్పీగా, జనగామ ఏఎస్పీ పందిరి చేతన్ నితిన్‌ను జగిత్యాల ఏఎస్పీగా బదిలీ చేశారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్‌ను మెదక్ ఏఎస్పీగా, వరంగల్ ఏఎస్పీ నగ్రాలె శుభమ్ ప్రకాశ్‌ను నిజామాబాద్ అదనపు డీసీపీగా, భైంసా అదనపు ఎస్పీ రాజేశ్ మీనాను వనపర్తి ఏఎస్పీగా నియమించారు. అలాగే ఆదిలాబాద్ ఏఎస్పీ పి.మౌనికను ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)గా, నిర్మల్ ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్‌ను భైంసా ఏఎస్పీ(ఎస్‌డీపీఓ))గా, వేములవాడ ఏఎస్పీ రుత్విక్‌సాయిని ఉట్నూర్ ఏఎస్పీ(ఎస్‌డీపీఓ)గా బదిలీ చేశారు.

# వడివడిగా వడదెబ్బ మరణాలు

**కెరిమెరిలో గరిష్టంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత**

**ఈ సీజన్‌లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు ప్రథమం**

**రాష్ట్రమంతా 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు**



భానుడి భగభగలతో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే ఎక్కువగా నమోదయ్యాయి. ఎండ తీవ్రతతో వడదెబ్బ బారిన పడి ఇద్దరు వృద్ధులతోపాటు నలుగురు వ్యక్తులు మరణించారు. మరో రెండు రోజులపాటు పగటి ఉష్ణోగ్రతల్లో ఎటువంటి మార్పు ఉండబోదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కుమరం భీమ్ - అసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, జిల్లా కేంద్రమైన అసిఫాబాద్, నిర్మల్ జిల్లా బుట్టాపూర్, నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలుగా నమోదైంది. ఈ ఏడాది వేసవిలో అత్యధిక పగటి ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే ప్రథమం. కాగా, వివిధ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలపైనే రికార్డయ్యాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 104 ప్రాంతాల్లో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కాగా, ఆది, సోమవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. మానేరు నది సమీపాన పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిన్న ఓదెల వాసి దాసరి రమేశ్ (50).. రాజన్న-సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావ్‌పల్లి వాసి నల్లాల మోహన్ (46) ఇంటి నిర్మాణ పనులు చేస్తూ వడదెబ్బ గురై మరణించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం అడవి లింగాల వాసి లింగాల రాములు (59) పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి గట్టుపైనే సొమ్మసిల్లి పడిపోయాడు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం బోజ్యా నాయక్ తండా వాసి భూక్య జంకు (65) శనివారం మధ్యాహ్నం తోటలో పని చేస్తుండగా ఎండదెబ్బకు గురై కుప్పకూలడంతో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. నిజామాబాద్, రాజన్న-సిరిసిల్ల, సంగారెడ్డి, హైదరాబాద్‌లోని పలు చోట్ల వర్షం కురిసింది. నిజామాబాద్ జిల్లా సిరికొండ, ధర్పల్లి, ఇందల్‌వాయి మండలాలు, సిరిసిల్లలోని కోనారావుపేట మండలంలో కురిసిన అకాల వర్షం వల్ల ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. రోడ్లపై చెట్లు విరిగి పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతోపాటు సాయంత్రం కురిసిన వర్షంతో సంగారెడ్డి జిల్లా వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

# త్వరలో మామునూరుకు ముహూర్తం




**ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి**

**భద్రాద్రి కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై నివేదిక రూపొందించాలి**

**3 విమానాశ్రయాల నిర్మాణాలపై సమీక్ష సందర్భంగా అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రతిపాదించిన విమానాశ్రయాల నిర్మాణాలకు ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణాలను వీలైనంత తొందరగా ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు.

మూడు విమానాశ్రయాల నిర్మాణాలపై శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ ఈడీ రాజ్‌కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విమానాశ్రయాల ఏర్పాటుపై కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్టు కోసం ఇప్పటికే 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించామని, ఈ ప్రాజెక్టుకు వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ, సివిల్ ఏవియేషన్, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌ను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. భూ సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ఎయిర్‌పోర్టుకు కేటాయించిన స్థలం నిర్మాణానికి అనువుగాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై లోతుగా అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



# జగిత్యాల నుంచే జంగ్ సైరన్

**కేసీఆర్‌ను సీఎం చేయడానికి కదం తొక్కుతాం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ప్రజా దీవెన, జగిత్యాల :** జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమవుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్‌ను సీఎంను చేసేందుకు ఇక్కడి నుంచే కదం తొక్కుతామని శనివారం మీడియాతో చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతోందన్నారు. కేసీఆర్ వంటి సింహం బయటికి వస్తుందంటేనే గుంటనక్కల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని పేర్కొన్నారు. ఏడాది తర్వాత బహిరంగసభలో పాల్గొనేందుకు కేసీఆర్ వస్తున్నారంటేనే కాంగ్రెస్ సర్కారు కుట్రలకు తెర లేపి.. అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ రోజే సీఎం రేవంత్ మేడిగడ్డ ప్రదర్శన పెట్టుకోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. కేసీఆర్ సభతో కాంగ్రెస్ ప్రభుత్వ అట్టర్ ఫ్లాప్ పాలన బయట పడుతుందని భయం పట్టుకున్న సీఎం రేవంత్.. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్‌తో కలిసి జగిత్యాలలో జన ప్రభంజనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అంతకు ముందు జగిత్యాలలో ఈ నెల 20న జరగనున్న కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావుతో కలిసి కేటీఆర్ పర్యవేక్షించారు. జగిత్యాలలోని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మరోమారు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

**బేషరతుగా బీజేపీ ఎంపీ తేజస్వి క్షమాపణ చెప్పాలి: హరీశ్**

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోలుస్తారా? అని తేజస్విపై మండి పడ్డారు. జగిత్యాలలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ తేజస్విని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి వెనకేసుకొస్తున్నారన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు దిష్టిబొమ్మల్లా కూర్చున్నారని ఎద్దేవా చేశారు.

# స్కూల్ పరిసరాల్లో సిగరెట్, గుట్కా నిషేధం

**పాన్ షాపుల్లో పోలీసుల తనిఖీలు..హెచ్చరిక**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఆపరేషన్ సేఫ్ స్కూల్ పేరుతో విద్యాసంస్థల దగ్గర ఉండే పాన్ షాపుల వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్,స్పెషల్ టీం, ఎచ్ న్యూ మొత్తం 5000 మంది సిబ్బంది ఈ రైడ్స్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న 500కుపైగా పాన్ షాపుల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్లలోపు పొగాకు ఉత్పత్తులు విక్రయించ కూడదని సీపీ సజ్జనార్ ఆదేశించారు. అలా విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు పాన్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని.. తీరు మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. స్కూలు పరిసరాలు పొగాకు రహితంగా ఉండాలని సూచించారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారని తమకు పలు ఫిర్యాదులు అందుతున్నాయని ప్రస్తావించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెంది తమకు ఫిర్యాదులు చేశారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. తమ పోలీస్ సిబ్బంది కూడా డికాయ్ ఆపరేషన్ నిర్వహించారని.. పొగాకు ఉత్పత్తులు స్కూల్ విద్యార్థులకు అమ్ముతున్నట్లు తమ విచారణలో తేలిందని చెప్పుకొచ్చారు. స్కూళ్ల వద్ద కొన్ని రోజుల నుంచి నిఘా పెట్టామని.. ఈరోజు ఐదు వేలమంది పోలీసులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. పొగాకు ఉత్పత్తులను విద్యార్థులు తీసుకోవడం మొదలుపెడితే.. డ్రగ్స్ వైపు మళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో బ్యాన్ అయిన పాన్ మసాలాలు, గుట్కాలు వంటివి ఎవరైనా అమ్ముతున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. కొన్ని పాన్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న వస్తువులను సీజ్ చేశారు పోలీసులు. లోకల్ వస్తువులకు బ్రాండెడ్ ముద్ర వేసి అమ్ముతున్న కొన్నింటిని.. అదే విధంగా ఈ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్ హిల్స్ లోని ఓ పాన్ షాపులో ఈ సిగరెట్లు, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

# బీజేపీ కుట్రను తిప్పికొట్టాం

**మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్‌కు కుట్ర**

**బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయం**

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్**

**లోక్‌సభ నిర్ణయం నియంతృత్వ బీజేపీకి చెంపపెట్టు: పొన్నం**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో అశాస్త్రీయంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని బీజేపీ ప్రయత్నించిందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. లోక్‌సభలో శుక్రవారం 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయమని అన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ఇతర ముఖ్య నేతలతో కలిసి మహేశ్‌గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ కుట్రలను ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్‌గాంధీల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సమర్థంగా అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లుకు ఎప్పుడూ వ్యతిరేకం కాదని, దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్నే వ్యతిరేకించామని స్పష్టం చేశారు. బీజేపీలో ఒక్క మహిళనైనా జాతీయ అధ్యక్షురాలిగా చేశారా? అని ప్రశ్నించారు. దేశానికి తొలి మహిళా ప్రధానిని, మహిళా రాష్ట్రపతిని, మహిళా లోక్‌సభ స్పీకర్‌ను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చుతూబీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ నేతలు మౌనంగా ఉండటం సిగ్గుచేటని మహేశ్‌గౌడ్ మండిపడ్డారు. అంతకుముందు ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ 2023లోనే మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. దేశాన్ని రాజకీయంగా కబళించాలని బీజేపీ పన్నిన కుట్రలను ఇండియా కూటమి గొప్పగా తిప్పికొట్టిందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. శనివారం సీఎల్పీ మీడియా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ముందుగానే స్పందించి దక్షిణాది ముఖ్యమంత్రులను ఏకం చేయడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. మరో విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీకి మహిళల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే మహిళా బిల్లును విడిగా పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ మరోసారి మహిళలను అవమానించిందని మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభారాణి విమర్శించారు.

**నియంతృత్వ బీజేపీకి చెంపపెట్టు**

ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంతృత్వానికి తావులేదని మరోమారు లోక్‌సభ నిరూపించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ కుట్రపూరితంగా మహిళా బిల్లుకు లంకె పెట్టి డీలిమిటేషన్ బిల్లును తెచ్చిందని ఆరోపించారు. ఏమాత్రం ప్రజాస్వామిక విలువలున్నా, నైతికత ఉన్నా బిల్లు వీగిపోయినందున కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ ప్రజలను అవమానించేలా మాట్లాడితే.. మౌనంగా ఉండిపోయిన తెలంగాణ బీజేపీ ఎంపీలు తెలంగాణ బిడ్డలేనా అనేది డీఎన్ఏ పరీక్ష చేయించుకోవాలని ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్‌ది చరిత్రాత్మక తప్పిదం

**అహంకారంతో మహిళలకు తీరని ద్రోహం**

**ఉమ్మడి రాష్ట్రంలోగానీ, తెలంగాణలోగానీ బీసీని సీఎంను చేసిందా?: కిషన్‌రెడ్డి**

**మహిళలు రాజకీయాల్లోకి రావడం వారికిష్టం లేదు: రాంచందర్‌రావు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాజకీయపరమైన ఆక్రోశం, అహంకారం, స్వార్థం, కక్షతోనే.. పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఆ పార్టీ దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు, దేశ మహిళలకు తీరని ద్రోహం, నష్టం చేసిందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన చరిత్రాత్మక తప్పిదమని మండిపడ్డారు. ప్రధాని మోదీపై, బీజేపీపై ఉన్న ద్వేషాన్ని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు దేశంలోని మహిళల మీద, దక్షిణాది మీద చూపించాయని ధ్వజమెత్తారు. శనివారం ఢిల్లీలోని తన నివాసంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరి సహకారం ఉంటుందనే ఆకాంక్షతో మహిళా రిజర్వేషన్ల అమలుకు బిల్లును ప్రవేశపెడితే.. కాంగ్రెస్, మిత్రపక్షాలు కుట్ర చేసి అడ్డుకున్నాయని విమర్శించారు. జనగణన పూర్తయితే చాలా సమస్యలు వస్తాయని, దక్షిణాదికి న్యాయం జరగాలన్న తపనతో మోదీ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని తెలిపారు. కానీ, తెలంగాణకు జరిగే మేలును రేవంత్‌రెడ్డి, కేసీఆర్ అడ్డుకున్నారని ఆరోపించారు. "బీజేపీకి మహిళను అధ్యక్షురాలిని చేశారా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రాన్ని 60 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ పాలించినప్పుడు ఏనాడైనా ఓ మహిళను ముఖ్యమంత్రిని చేశారా? స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎప్పుడైనా బీసీని ఉమ్మడి ఏపీకి, తెలంగాణకు ముఖ్యమంత్రిని చేశారా?" అని ప్రశ్నించారు.

**ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ బానిస..**

కాంగ్రెస్ పార్టీ ఓ కుటుంబానికి బానిసలా పనిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆరోపించారు. "సోనియా, రాహుల్, ప్రియాంకల ఆధిపత్యమే కొనసాగాలన్నది కాంగ్రెస్ నేతల మనస్తత్వం. సాధారణ మహిళలు రాజకీయాల్లోకి రావడం వారికి ఇష్టం లేదు" అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ.. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికి బీజేపీ ప్రయత్నించింది. బీజేపీ మహిళా మోర్చా, యువమోర్చా నాయకులు దశల వారీగా జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం వద్దకు చేరుకుని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. రాంచందర్‌రావును ఉదయం నుంచే గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు కొనసాగుతున్నాయని, నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని మండిపడ్డారు. కాగా, నారీశక్తికి కాంగ్రెస్ పార్టీ నమ్మకద్రోహం చేసిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయేలా చేయడం ద్వారా కాంగ్రెస్ నాయకులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని అన్నారు.



**మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ కుట్ర: లక్ష్మణ్**

చట్టసభల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం పెరగకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని బీజేపీ ఎంపీలక్ష్మణ్ ఆరోపించారు. దేశ జనాభాకు అనుగుణంగా పునర్విభజన చేపట్టి, సీట్ల సంఖ్యను పెంచడం ద్వారా మరింత మంది అట్టడుగు వర్గాలకు అవకాశం కల్పించాలని ప్రధాని మోదీ భావిస్తుంటే, కాంగ్రెస్ మాత్రం పాత పద్ధతిలోనే సీట్లు ఉండాలని మొండికేయడమేమిటని ప్రశ్నించారు. జీఎస్‌డీపీ ప్రాతిపదికన సీట్ల విభజన జరగాలన్న రేవంత్ మాటలను పార్లమెంటులో ఒక్క కాంగ్రెస్ సభ్యుడూ సమర్థించకపోవడం హాస్యాస్పదమన్నారు. మహిళల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# నారీశక్తి భ్రూణహత్య ఆపాపం ఆనలుగురిదే

## భారత మహిళలూ క్షమించండి

**మహిళా బిల్లుపై మేం నిజాయతీగా చేసిన ప్రయత్నాన్ని ఆ పార్టీలు భ్రూణ హత్య చేశాయి**

**మహిళా బిల్లు వీగిపోయాక ప్రతిపక్ష సభ్యులు ఆనందంతో బల్లలు చరిచారు.. బాధ కలిగింది**

**అది మహిళల ఆత్మగౌరవంపై జరిగిన దాడి**

**ఈ తీరును మహిళాలోకం మరవదు.. శిక్షిస్తుంది**

**అన్ని రాష్ట్రాలకు 50% సీట్లు పెంచుతామన్నాం**


**అయినా విభజన రాజకీయాలను రెచ్చగొట్టేందుకు ప్రతిపక్షాల ప్రయత్నం**

**కాంగ్రెస్ ఉనికి కోల్పోతోంది.. పరాన్న జీవిలా ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి బతుకుతోంది**

**బిల్లు వీగినంత మాత్రాన ఓడినట్టు కాదు: మోదీ**

**కోటాకు అడ్డంకులన్నీ తొలగిస్తామని హామీ**

**జాతిని ఉద్దేశించి 30 నిమిషాల ప్రసంగం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** భారత నారీ శక్తిని ఎదగనీయకుండా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. ప్రతిపక్షాలు కుటిల రాజకీయాలతో దేశ మహిళల కలలను కల్లలు చేశాయని మండిపడ్డారు. వారి తీరుపట్ల భారత మహిళలకు తాను క్షమాపణ చెబుతున్నట్టు పేర్కొన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోయిన నేపథ్యంలో మోదీ శనివారం జాతినుద్దేశించి 30 నిమిషాల పాటు ఉద్వేగంగా ప్రసంగించారు. ఈ క్రమంలో కాంగట్రెస్‌తోపాటు టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీల పేర్లను ప్రస్తావిస్తూ ఘాటుగా విమర్శలు చేశారు. "కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మహిళల శక్తిని తక్కువగా అంచనా వేశాయి. మహిళలు దేనినైనా మర్చిపోవచ్చు. కానీ తమకు జరిగిన అవమానాన్ని ఎన్నటికీ మర్చిపోరు. వారు అన్నీ గమనిస్తున్నారు. కచ్చితంగా శిక్షిస్తారు. ఎప్పుడైనా ఈ నేతలు వారికి కనిపించినప్పుడు మహిళల రిజర్వేషన్ ఆశలను నాశనం చేసినవారు వీరేనని.. పార్లమెంటులో ఆనందంతో బల్లలు చరిచారని గుర్తు చేసుకుంటారు" అని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే, టీఎంసీ ఎప్పుడూ ఏదో ఒక సాంకేతిక కారణాన్ని అడ్డుపెట్టుకుని మహిళల హక్కులను దోచుకుంటూ వస్తున్నాయని మండిపడ్డారు. మహిళా శక్తి బలోపేతమైతే ఎక్కడ వారి వారసత్వ రాజకీయాలకు, నాయకత్వానికి ముప్పు వస్తుందోననేదే వారి భయమని పేర్కొన్నారు. చిన్న రాష్ట్రమైనా, పెద్ద రాష్ట్రమైనా సరే.. ప్రతి రాష్ట్రానికి 50శాతం పార్లమెంటు సీట్లను ఇవ్వడానికి సిద్ధమయ్యామని మోదీ చెప్పారు. "మహిళా బిల్లు, డీలిమిటేషన్‌కు సంబంధించి గొప్పతనాన్ని కూడా ప్రతిపక్షానికి ఇవ్వడానికి సిద్ధమని చెప్పాం. అయినా కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మొత్తం దేశం చూస్తుండగానే.. మా నిజాయతీ ప్రయత్నాన్ని భ్రూణ హత్య చేశాయి. డీలిమిటేషన్‌పై ప్రతిపక్షాలు అవాస్తవాలు చెబుతున్నాయి. ఈ అంశాన్ని ఉపయోగించుకుని విభజన రాజకీయాలను రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ ఈ 'విభజించు-పాలించు' విధానాన్ని బ్రిటీషర్ల నుంచి వారసత్వంగా తీసుకుంది. కాంగ్రెస్ తన దశాబ్దాల తప్పును దిద్దుకుంటుందని, పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటుందని భావించాను. కానీ మహిళలకు మద్దతుగా నిలిచే సదవకాశాన్ని పోగొట్టుకుంది. కాంగ్రెస్ దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉనికి కోల్పోయింది. పరాన్నజీవిలా ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి బతుకుతోంది. ఆ ప్రాంతీయ పార్టీలు బలపడాలని కోరుకోవడం లేదు. అందుకే వాటిని ఈ బిల్లులకు వ్యతిరేకంగా ముందు నిలబెట్టింది" అని మోదీ అన్నారు.

### అన్ని సమస్యలకు మూలం కాంగ్రెసే..

ఏ సంస్కరణలు వచ్చినా అబద్ధాలు చెప్పడం, అపోహలు వ్యాప్తి చేయడం కాంగట్రెస్‌కు అలవాటని మోదీ మండిపడ్డారు. మనతోపాటే చాలా దేశాలకు స్వాతంత్ర్యం వచ్చిందని.. చాలా దేశాలు మనను దాటి ఎంతో ముందుకు వెళ్లిపోయాయ చెప్పారు. సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించడమే దానికి కారణమన్నారు. "కాంగ్రెస్ సంస్కరణల వ్యతిరేక పార్టీ. ఆలస్యం చేయడం, తప్పుదారి పట్టించడం, అడ్డుకోవడం కాంగ్రెస్ మూల సూత్రం. దేశ సరిహద్దు వివాదాలను పెండింగ్‌లో పెట్టింది. పాకిస్థాన్‌తో నీటి పంపకం అంశాలను ఆలస్యం చేసింది. ఓబీసీ రిజర్వేషన్లపై నిర్ణయాన్ని 40 ఏళ్లు పెండింగ్‌లో పెట్టింది. జమిలి ఎన్నికలకు వ్యతిరేకం, అక్రమ వలసదారులను పంపేయడానికి వ్యతిరేకం, సీఏఏకు, సర్ ప్రక్రియకు వ్యతిరేకం. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలన్నీ కాంగ్రెస్ తీరుతో ఏర్పడినవే. అందువల్ల ఈ పోరాటం కేవలం చట్టం గురించే కాదు. కాంగ్రెస్ సంస్కరణల వ్యతిరేక మనస్తత్వంపై పోరాటం. కాంగట్రెస్‌కు దేశ మహిళలు గట్టిగా బుద్ధి చెబుతారన్నది నా నమ్మకం" అన్నారు.

### మేం ఓడినట్టు కాదు.

లోక్‌భలో మహిళా బిల్లు ఆమోదానికి అవసరమైన మూడింట రెండింతుల మెజారిటీ లేనంత మాత్రాన బీజేపీ ఓడిపోయినట్టు కాదని మోదీ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా మహిళల మద్దతు తమకు ఉందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఉన్న ప్రతి అడ్డంకిని తొలగిస్తామని దేశంలోని మహిళలందరికీ హామీ ఇస్తున్నట్టు తెలిపారు.

### ప్రధాని ప్రసంగంలో నిస్పృహ: కాంగ్రెస్

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు వీగిపోయేలా చేశాయంటూ ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. నిరాశ, నిస్పృహలతో ప్రధాని ప్రసంగం సాగిందని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా చేశారు. ప్రధాని ప్రసంగంలో కాంగట్రెస్‌ను 59 సార్లు ప్రస్తావించారని, మహిళల గురించి పెద్దగా ప్రస్తావించలేదన్నారు. ప్రధాని ప్రసంగం జాతిని ఉద్దేశించి చేసింది కాదని, కాంగ్రెస్‌ను తిట్టడానికి చేసినట్లుగా ఉందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ చెప్పారు.

### ప్రతిపక్షాలు మూల్యం చెల్లించుకోవాల్సిందే

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో వీగిపోయేలా చేయడం ద్వారా విపక్షాలు తప్పు చేశాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలన్నీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. పార్లమెంట్ హౌస్‌లో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ప్రతిపక్షాలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని గ్రామగ్రామానికి తీసుకెళ్లాలని ప్రధాని మంత్రివర్గ సహచరులకు సూచించారు.



# హోర్మూజ్‌లో భారత్‌కు చేదు అనుభవం

**తెరిచిన కొన్ని గంటల్లోనే మూసేసిన ఇరాన్**

**ఇరాన్ పోర్టులపై అమెరికా దిగ్బంధంతో మళ్లీ మొదటికి వచ్చిన పరిస్థితి**

**భారత ట్యాంకర్లపై ఇరాన్ బలగాల కాల్పులు**

**ఆ దేశ రాయబారిని పిలిచి భారత్ నిరసన**

**హోర్ముజ్ నుంచి భారత్, గ్రీస్ నౌకలు వెనక్కి**

**తెరిచిన కొన్ని గంటల్లోనే జలసంధిని మూసేసిన ఇరాన్**

**ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఆరోపణ**

కైరో, ఏప్రిల్ 18: హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మళ్లీ మూసేసింది. అమెరికాతో కాల్పుల విరమణ ఒప్పందం, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపిన నేపథ్యంలో జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు శుక్రవారం ప్రకటించిన ఇరాన్.. శనివారం ఉదయం దానిని మళ్లీ మూసేసినట్లు వెల్లడించింది. శాంతి సంధిని అమెరికా ఉల్లంఘించటం వల్లనే జలసంధిపై తిరిగి ఆంక్షలు విధిస్తున్నట్లు ఐఆర్‌జీసీ ప్రకటించింది. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ఈ నెల 22వ తేదీతో ముగుస్తుంది. లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య కూడా గురువారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో ఒప్పందం కొనసాగినంత కాలం జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలపై ఆంక్షలను పూర్తిగా తొలగిస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తెలిపారు. ఈ నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వాగతించారు. అయితే, ఇరాన్ నౌకాశ్రయాలపై తమ నౌకాదళం దిగ్బంధం ఎప్పటిలాగే కొనసాగుతుందని ప్రకటించారు. ఈ ప్రకటన ఇరాన్‌కు కోపం తెప్పించింది. దీంతో శనివారం ఉదయమే జలసంధిని మళ్లీ మూసేసింది.

### భారతీయ నౌకలపై కాల్పులు

జలసంధిని మూసేసిన క్రమంలో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న నౌకలపై ఐఆర్‌జీసీ దాడులు చేస్తోంది. భారతీయ పతాకం ఉన్న 14నౌలకు శనివారం హోర్ముజ్‌ను దాటడానికి ప్రయత్నించాయి. అయితే, ఇందులో రెండు చమురు ట్యాంకర్లపై ఇరాన్ గన్‌బోట్లు వాటిపై కాల్పులు జరిపినట్లు బ్రిటన్ మిలిటరీకి చెందిన యునైటెడ్ కింగడమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సంస్థ తెలిపింది. అయితే, ఈ కాల్పుల్లో నౌకలకుగానీ, వాటిలోని సిబ్బందికి గానీ ఎలాంటి నష్టం వాటిల్లలేదని పేర్కొంది. కాల్పుల తర్వాత నౌకలు ఒమన్ తీరంవైపు తిరిగి వెళ్లాయి. ఈ ఘటనపై భారత ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తంచేసింది. భారత్‌లోని ఇరాన్ రాయబారికి తన నిరసనను తెలియజేసింది. జలసంధిని మళ్లీ మూసివేసిన నేపథ్యంలో పశ్చిమాసియాలో శాశ్వత శాంతిపై నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే, చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ మాత్రం ఆశాభావంతోనే ఉంది. రెండో దఫా చర్చలకు అమెరికా-ఇరాన్ ఇప్పటికీ సుముఖంగానే ఉన్నాయని పాకిస్థాన్ విదేశాంగమంత్రి ఇషాక్ దార్ శనివారం తెలిపారు. కాగా, ఇరాన్ నుంచి 20 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో డోర్నా సూపర్ ట్యాంకర్ భారత్‌కు వస్తోందని హైదరాబాద్‌లోని ఇరాన్ కాన్సులేట్ ట్వీట్ చేసింది.

### రష్యా చమురుపై అమెరికా యూటర్న్

రష్యా చమరు కొనుగోళ్లపై విధించిన ఆంక్షల విషయంలో అమెరికా యూటర్న్ తీసుకుంది. మినహాయింపులను పునరుద్ధరించే ప్రసక్తి లేదని ప్రకటించిన రోజుల వ్యవధిలోనే ట్రంప్ ప్రభుత్వం మాట మార్చింది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై మరో నెల రోజులు ఆంక్షలు సడలిస్తున్నట్లు శుక్రవారం రాత్రి ప్రకటించింది. శుక్రవారం నాటికి రష్యా నౌకల్లోకి ఎక్కించిన చమురును మే 16 వరకూ కొనుగోలు చేయవచ్చని పేర్కొంది. ఈ నేపథ్యంలో భారత్ 30 మిలియన్ బ్యారెళ్ల చమురును ఆర్డర్ చేసింది.

# 543 సీట్లతోనే మహిళా కోటా..

## అలా ఇచ్చేటట్లయితే మేం మద్దతిస్తాం

**2029 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే డీలిమిటేషన్ బిల్లు**

**బిల్లు నెగ్గితే తమ ఘనత.. ఓడితే ప్రతిపక్షాలే కారణమని చెప్పవచ్చనుకున్నారు.. ప్రజలు వాస్తవాలు గ్రహించారు**

**కేంద్రం ఎత్తుగడలు ఇక పనిచేయవు: ప్రియాంకాగాంధీ**

**మహిళా కోటాపై మాది ఎప్పుడూ ఒకే విధానం: జైరాం**

**543 సీట్లతోనే మహిళా రిజర్వేషన్లు అమలుచేస్తే మద్దతిస్తాం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** లోక్‌సభలో ప్రస్తుతమున్న 543 సీట్లతోనే మహిళా రిజర్వేషన్లకు 2023లో తెచ్చిన చట్టం అమలు చేసేట్లయితే తాము మద్దతిస్తామని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీప్రియాంకాగాంధీ వాద్రా చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరిట దేశ సమాఖ్య స్వరూపాన్నే మార్చేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు. శనివారం ఇక్కడ నిర్వహించిన ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ.. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు ప్రతిపక్షాలు వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. అయితే కేవలం శాశ్వతంగా అధికారంలో ఉండాలన్న ఏకైక లక్ష్యంతో ప్రస్తుత రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం తీసుకువచ్చిందని ప్రియాంక ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ బిల్లును తెచ్చారని అన్నారు. అది వీగిపోవడం రాజ్యాంగానికి, దేశానికి, ప్రతిపక్షాలకు ఘన విజయమని పేర్కొన్నారు. కేంద్రానికి ఇది సరైన గుణపాఠం అన్నారు. చేతనైతే 2023 మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. "కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం లోక్‌సభలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ఇక ట్రెజరీ బెంచీల్లో కూర్చోలేదని అన్నారు... వారి అసలు ఉద్దేశాన్ని ఈ మాటలు బయట పెట్టాయి.. దీని వెనుక ఉన్న అసలు కుట్ర శాశ్వతంగా అధికారంలో ఉండాలన్నదే..." అని ప్రియాంక ఆరోపించారు. కుల గణన తర్వాత జరిగే డీలిమిటేషన్ తమకు వ్యతిరేకంగా ఉంటుందని బీజేపీకి తెలుసు, అందుకే ముందే డీలిమిటేషన్ చేయాలని చూశారు. దానికి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డం పెట్టుకున్నారని ఆరోపించారు. డీలిమిటేషన్ తమ ఇష్టానుసారం చేయాలన్నదే వారి అభిమతమని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు అంగీకరించకపోతే ఇక ప్రతిపక్షాలు ఎన్నికల్లో గెలవలేవని, అధికారంలోకి రావని ప్రధాని, హోంమంత్రి చెబుతూ వస్తున్నారని... కేంద్ర ప్రభుత్వం అసలు ఉద్దేశం ఏమిటో వారి ఈ ప్రకటనలు తేటతెల్లం చేస్తున్నాయని అన్నారు. అసలు కుట్ర ఇదేనని తెలిపారు. ఒకవేళ బిల్లు పాసైతే తమదే విజయమని, కాకపోతే ప్రతిపక్షాలు మహిళలకు వ్యతిరేకం అనిముద్ర వేయవచ్చని భావించారని ప్రియాంక చెప్పారు. తాము మహిళల ఆశాజ్యోతి అని చెప్పుకొనేందుకే బీజేపీ ఈ పని చేసిందని, అయితే అదంత తేలిక కాదని పేర్కొన్నారు. మహిళలకు హాథ్రస్‌లో ఏం జరిగిందో మనం చూశాం... ఒలింపిక్ పతక విజేతలకు, ఇతర మహిళలకు ఏం జరిగిందో చూశాం... అని గుర్తుచేశారు. ప్రతిపక్షాలు ఒక్కటైనప్పుడు మోదీ ప్రభుత్వం ఎలా ఓటమి పాలైందో దేశమంతా చూసిందని ఆమె పేర్కొన్నారు. ప్రతిపక్షాలు మహిళలకు వ్యతిరేకం అన్న బీజేపీ ప్రచారాన్ని ఎలా కాదంటారని ప్రశ్నించగా... ప్రజలు వాస్తవాల్ని చూస్తున్నారని ప్రియాంక చెప్పారు. మహిళలకు జీవన కష్టాలు పెరిగిపోయాయని, వాటిని పట్టించుకోకుండా కేంద్రం చేసే ప్రచార ట్రిక్కులు, మీడియా విన్యాసాలు వారు గ్రహించారని చెప్పారు. అందువల్ల బీజేపీ ప్రచారాన్ని వారు నమ్మరని తెలిపారు. దేశ ప్రజలకు వాస్తవాలు తెలుసు... కేంద్రం వారిని తప్పుదోవ పట్టించలేదు.. అని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై వారికి విశ్వాసం సన్నగిల్లిపోయిందని పేర్కొన్నారు. కాగా చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ విధానం ఎప్పుడూ ఒకే విధంగా ఉందని ఆ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వమే ఎప్పటికప్పుడు మాట మార్చుతూ వచ్చిందని ఆయన ఎక్స్‌లో ఆరోపించారు. 2023 సెప్టెంబరులో, 2024 జూన్‌లో, 2026 ఏప్రిల్‌లో.. మూడుసార్లూ కాంగట్రెస్‌ది ఒకే మాట అని... మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలన్నదేనని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మాత్రం ఎప్పటికప్పుడు మాట మార్చుతూ వచ్చిందని... అందులో రెండు విషయాలు స్పష్టం అవుతూ ఉన్నాయని ఒకటి.. మహిళల ప్రాతినిధ్యంపై నిర్లక్ష్యం, రెండు.. మహిళా రిజర్వేషన్లు సాకుగా దేశ రాజకీయ వ్యవస్థలో పెద్ద ఎత్తున మార్పులు తెచ్చే ప్రయత్నం అని తెలిపారు. డీలిమిటేషన్‌తో మహిళా రిజర్వేషన్లను ముడి పెట్టడం మంచిది కాదని 2024లో మా న్యాయపాత్ర మేనిఫెస్టోలోనే చెప్పాం... ఇప్పుడు అదే జరిగిందని జైరాం రమేష్ పేర్కొన్నారు. 2024 ఎన్నికలకు ప్రకటించిన కాంగ్రెస్ మేనిఫెస్టో స్క్రీన్‌షాట్‌ని కూడా తన పోస్ట్‌కి జత చేశారు. అలాగే ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బిల్లుపై ఎందుకు ముందే అఖిల పక్ష సమావేశం పెట్టి చర్చించలేదని పశ్నించారు. ప్రతి రాష్ట్రంలో లోక్‌సభ సీట్లు 50 శాతం పెంచుతామని సభలో చెప్పారు... రాజ్యాంగ సవరణ బిల్లులో దానికి సంబంధించిన ప్రతిపాదన ఏదని ప్రశ్నించారు.

# దేశాన్ని అమ్మేసిన మోదీ!

### తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్ వ్యాఖ్యలు

**రాణీపేట, ఏప్రిల్ 18:** ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అమెరికాతో చేసుకున్న ఒప్పందంతో భారత్‌ను అగ్రరాజ్యానికి అమ్మేశారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంత్రణలో మోదీ పనిచేస్తున్నారని, ట్రంప్ దూకమంటే దూకుతారని, పడుకోమంటే పడుకుంటారని ఎద్దేవా చేశారు. మోదీ పూర్తిస్థాయిలో ట్రంప్ నియంత్రణలోకి వెళ్లిపోయారని చెప్పారు. దీనికి కారణం ఎప్‌స్టీన్ ఫైల్సేనని, మోదీ-అదానీల మధ్య ఉన్న ఆర్థిక బంధం ట్రంప్‌కు బాగా అర్థమైందన్నారు. అందుకే, మోదీ.. ట్రంప్ నియంత్రణలోకి వెళ్లిపోయారన్నారు. "మన రైతులను, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రధాని మోదీ అమెరికాకు అమ్మేశారు. ఇంధన భద్రత సహా మన సమాచారాన్ని(డేటా) కూడా వారి చేతిలో పెట్టారు" అని రాహుల్ అన్నారు. అలానే.. తమిళనాడు తన కనుసన్నల్లో ఉండాలని మోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే అన్నాడీఎంకేకు అధికారం కట్టబెట్టాలని పిలుపునిస్తున్నారని దుయ్యబట్టారు. తమిళనాట అన్నాడీఎంకే అధికారంలోకి వస్తే.. ఆ పార్టీ తరఫున ఎంపికయ్యే ముఖ్యమంత్రిని తన చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాణీపేట, పొన్నేరి సహా పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో రాహుల్ గాంధీ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "తమిళనాడు సీఎంగా స్టాలిన్ ఉంటే తన పప్పులు ఉడకవని ప్రధాని మోదీకి బాగా తెలుసు. అందుకే.. అన్నాడీఎంకేను ముందుపెట్టి రాష్ట్రంపై నియంత్రణ కోసం ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ అధికారంలోకి కానీ, డీఎంకే-కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి రాష్ట్రంలో క్లీన్ స్వీప్ చేస్తుంది" అని రాహుల్‌గాంధీ అన్నారు. "కొత్త అన్నాడీఎంకే కేవలం ఒక మాస్క్ మాత్రమే. అది బీజేపీని కప్పిపుచ్చుతోంది. వాస్తవానికి డీఎంకే మాదిరిగా అన్నాడీఎంకే కూడా తమిళులను కాపాడే సంప్రదాయం ఉండేది. కానీ.. ఆ పార్టీ ఎప్పుడో చచ్చిపోయింది." అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డం పెట్టుకుని నియోజకవర్గాల పునర్విభజన ద్వారా దక్షిణాది సహా ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేయాలని కేంద్రం భావించిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ముఖ్యంగా పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యాన్ని తగ్గించాలన్న కుట్ర ఉందని వ్యాఖ్యానించారు. వాస్తవానికి మహిళా బిల్లును 2023లోనే ఆమోదించుకున్నామని ఆయన తెలిపారు. పార్లమెంటులో డీలిమిటేషన్ బిల్లును తిప్పికొట్టడం ద్వారా దేశాన్ని రక్షించుకోగలిగామన్నారు. "పెరియార్ ఆలోచనలను, ప్రభుత్వ నమూనాను, సామాజిక న్యాయ భావనను ధ్వంసం చేయాలని ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలు కంకణం కట్టుకున్నాయి. వీరు చేస్తున్న ప్రచారాన్ని తమిళనాడు ప్రజలే అడ్డుకోవాలి." అని రాహుల్ పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస-బీజేపీల కబంద హస్తాల్లోకి తమిళనాడు వెళ్లిపోకుండా ఇక్కడి ప్రజలే అడ్డుకోవాలని కోరారు.

# కేంద్ర ఉద్యోగులకు 2శాతం డీఏ పెంపు

**13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు**

**మహిళలకు విపక్షాలు వ్యతిరేకం**

**బిల్లును అడ్డుకుని పెద్ద తప్ప చేశాయి**

**ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి**

**కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన**

**న్యూఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాం గ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుం టాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చు కోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చా రు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే అధికారులదే బాధ్యత

## ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి



**సూర్యాపేట, ప్రజాదీవెన** జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్ళను వేగవంతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం జిల్లాలోని ఆత్మకూరు (ఎస్) మండలం నెమ్మికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి తదుపరి నూతనకల్ మండలం గుండ్ల సింగారం ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు వ్యవసాయ, సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున 340 సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌళిక వసతులతో పాటు తేమ కొలిచే యంత్రాలు, టార్ఫలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం ఒక్కరోజే 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, రానున్న రోజులలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రోజుకు 5 వేల మెట్రిక్ టన్నుల నుండి 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా కృషి చేస్తున్నామన్నారు. లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లులలో వేగంగా అన్ లోడింగ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని, అవసరం అయితే లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం సమయంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని, అదే విదంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు కార్యక్రమంలో డిసిఒ ప్రవీణ్, డి.ఎం. సివిల్ సప్లయస్ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు ఆత్మకూరు, నూతనకల్లు మండల తహసీల్దారులు అమీన్ సింగ్ శ్రీనివాసరావు, ఎంపీడీవో హసీం, సునీత లు ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి హెచ్చరిక



**ప్రజా దీవెన, నల్లగొండ:** ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రై తు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మి న తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని ,ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. శనివారం రైతు క మిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జా లబావి,ఎస్ఎల్ బిసీమార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేం ద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యపు రాశులు, తే మ, తాలు,తరుగు తదితర వివ రా లను తెలుసుకోవడమే కాకుండా ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించా రు. అనంతరం రెండుచోట్ల రైతు లు, హమాలీలు, ధాన్యం కొనుగో లు కేంద్రాల నిర్వహకులు, అధికా రులతో సమావేశాలు నిర్వహించా రు. ధాన్యం సేకరణ పాలసీకి విరుద్ధం గా ఎవరు సేకరణ చేయకూడదని, ధాన్యం కొనుగోలు విషయంలో రై తులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధా న్యం కొనుగోలులో మిల్లర్ల ప్రమే యం ఉండరాదని, కొనుగోలు కేం ద్రంలో రైతు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రమే సంబంధం ఉంటుందని, ధాన్యం అమ్మిన వెం టనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాల ని, అనంతరం రైతు బ్యాంక్ అకౌం ట్లో డబ్బులు జమ చేయాలని చె ప్పారు. కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించిన తర్వాత మీల్లులకు వెళ్లాల్సిన బా ధ్యత అధికారులదేనని, ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల పెత్తనం కు దరదని, గతంలో పద్ధతి చెల్లదని ఆయన స్పష్టం చేశారు. తాలు, త రుగు ,తేమకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రైతులు కొనుగో లు కేంద్రంలోనే పరిష్కారం చేసుకో వాలని, మిల్లర్లకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి పరి ష్కరించుకోవాలని ఆయన తెలి పారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం క్విం టాలకు 45 రూపాయలు మాత్రమే హామాలి చార్జీ తీసుకోవాలని, అం తకుమించి ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. ధాన్యం సేకరణలో ప్ర జాప్రతినిధులు, అధికారులు రైతు లకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిగా స హకరించాలని ఆయన కోరారు. ఎ ఫ్ సి ఐ గైడ్ లైన్స్ ప్రకారం రబీ ధా న్యం కొనుగోలు కు సంబంధించి తే మ, తరుగు వంటివి కొనుగోలు కేం ద్రంలోనే ముందే చూసుకోవాలని, రైతుల సొంత ఖర్చులతో కొనుగో లు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువ స్తారని, తాలు, తరుగు పేరుతో వా రిని ఇబ్బంది పెట్టడం భావ్యం కాద ని, శాస్త్రీయంగా మద్దతు ధర వచ్చే లా చూడాల్సిన అవసరం ఉంద న్నారు.కాంటా వేయకముందు తా లూ, తరుగు, తేమ హమాలీ పే రుతో కొనుగోలు కేంద్రాలలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇకపై ఇలాంటి వన్నీ ఉండడానికి వీలులేదని, ధా న్యం సేకరణ విధానాల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఎవరైనా తేమ,తరుగు, తాలు పే రుతో రైతులను ఇబ్బందులు పెడి తే సహించేది లేదని అన్నారు. ఇ క పై ఇలాంటి అన్ని ఆపివేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం రైతు పక్షపాత ప్రభుత్వం అ ని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రై తుబంధు, రైతు రుణమాఫీ, ప్రభు త్వం ఇవ్వడం జరిగిందని తెలిపా రు. కాగా పలువురు రైతులు మా ట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమను ఇబ్బందులకు గు రి చేస్తున్నారని, తరుగు, తాలు, తూకం పేరిట అనవసరంగా మి ల్లు ల వద్ద లారీలను ఆపుతున్నారని, లారీకి 10 క్వింటాళ్ల చొప్పున తరు గు తీస్తున్నారని, ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించాలని కోరారు. రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చె విటి వెంకన్న మాట్లాడారు. రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థా నిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలె క్టర్ వై. అశోక్ రెడ్డి,మార్కెటింగ్ ఎ డి ఛాయాదేవి, పౌరసరఫరాల జి ల్లా మేనేజర్ రాంపతి నాయక్, డి ఎస్ఓ, వెంకటేశ్వర్లు, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గు మ్మలమోహన్ రెడ్డి, మాజీ ము న్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ రైతు రామిరెడ్డి తదితరులు ఉన్నారు.



## మహనీయుల మార్గం అనుసరిస్తాం: సయ్యద్ ఇస్మాయ



**ప్రజా దీవెన,కోదాడ :** సామాజిక తెలంగాణ సాధనకోసం మహనీయుల మార్గం అనుసరిస్తాం అని ప్రజాసమస్యలపై రాజీ పడకుండా పోరాడుతాం అని తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు కోదాడ పట్టణం నయానగర్ లో జాగృతి నూతన పార్టీ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు జిల్లా అధ్యక్షురాలు సూరరపు కృష్ణ వేణి తో కలిసి ఈ నెల 25న జరిగే ఆవిర్భావ సభ పోస్టర్ ను విడుదల చేశారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని , అమరులు ఆశించిన రీతిలో కాకుండా అవినీతి రాజ్యం నడుస్తుందన్నారు, పుష్కర కాలంలో ఉద్యమ కారుల పోరాటం గుర్తించ బడలేదని ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్ లో కవితక్క పెట్టే రాజకీయ పార్టీ చరిత్ర సృష్టించడం ఖాయం అన్నారు కొత్త తరం కు ప్రోత్సాహకరంగా రాజకీయం చేస్తా మన్నారు, నూతన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమం లో జాగృతి జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి,నాయకులు యం,సోమిరెడ్డి, బాణాల వెంకట్, మమత చౌదరి,చిరంజీవి, సతీష్, కార్తీక్, భరత్, సునీల్, నవీన్,జనవిజ్ఞాన వేదిక నాయకులు పూర్ణ చందర్ రావు, వేణు , నవీన్, విజయ్ పాల్గొన్నారు.

## 'కుర్రో కుర్రో' అంటూ కొయ్యదొర వేషంలో రోడ్డు భద్రత అవగాహన



కేతేపల్లి, ఏప్రిల్ 18: రోడ్డు భద్రత వారోత్సవాలు, 'ఎరైవ్ అలైవ్' కార్యక్రమం సందర్భంగా నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం భీమవరం గ్రామంలో వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం,గ్రాఘా గోరంట్ల పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ 'కుర్రో కుర్రో' అంటూ కొయ్యదొర వేషధారణలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. 'కుర్రో కుర్రో.. బెజవాడ కనకదుర్గమ్మ పలుకు, సమ్మక్క సారక్క పలుకు, శ్రీశైలం మల్లన్న పలుకు, కొరివి వీరన్న పలుకు.. జరిగింది చెప్తాను, జరగబోయేది చెప్తాను, జరుగుతున్నది చెప్తాను, కొండ దేవత కుర్రు, రామన్న లచ్చుమన్న సల్లంగా సూత్తూరు' అంటూ స్థానికులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని, కారు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ చేయవద్దని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్ అలవాటు చేసుకుంటే ప్రమాదాలు తగ్గుతాయని, మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని వివరించారు. కరపత్రాలు పంచుతూ, మైక్ సెట్, ఫ్లెక్సీతో అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్, నరసయ్య, చారి, నాగరాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై కదం తొక్కిన సూర్యాపేట జిల్లా పోలీస్

### జిల్లా కేంద్రంలో ఆరైవ్ అలైవ్ రోడ్డు భద్రత భారీ ర్యాలీ.





**సూర్యాపేట, ప్రజాదీవెన :** ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం భాగస్వామ్యం కావాలని, సూర్యాపేట జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ కేంద్రంలో పోలీసు సిబ్బంది హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ కోసం జిల్లా ఎస్పీ గారు పోలీసు సిబ్బందికి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత లోగో కలిగిన హెల్మెట్స్ పంపిణీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు ర్యాలీ ప్రారంభమై సూర్యాపేట పట్టణంలో కోర్టు చౌరస్తా, పిఎస్ఆర్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు నిర్వహించడం. జిల్లా ఎస్పీ నర్సింహగారు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, పోలీసు సిబ్బందితో కలిసి ర్యాలీని ముందుండి నడిపించారు. కొత్త బస్టాండ్ వద్ద పోలీసు సిబ్బంది రోడ్డు భద్రత మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు మాట్లాడుతూ పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం లో భాగంగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పరేడ్ నిర్వహించడం జరిగిందని అనంతరం జిల్లా కేంద్రంలో భారీ రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రత నియమాలపట్ల అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఈనెల 13వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రజలను అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత పట్ల పోలీస్ శాఖ కదం తొక్కిందని ప్రజలను చైతన్యవంతం చేసి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలు వాహనదారులు పోలీసు వారి సూచనలు, రోడ్డు నియమ నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్ తో వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నిర్మూలించవచ్చని, డిఫెన్స్ డ్రైవింగ్ ద్వారానే ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరుతుందని తెలిపారు. గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు నిబంధనల పట్ల ప్రజలను అప్రమత్తంగా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి పోలీసు అధికారి భాగస్వామ్యం అవుతున్నారని ప్రజలు వాహనదారులు భాగస్వామ్యమై రోడ్డు ప్రమాదాల నివారణకు బాధ్యతగా ఉండాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, రాంగ్ రూటులో వాహనాలు నడపకూడదని, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, ప్రయాణ సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించకూడదని కోరారు. ప్రమాద స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని వాహనదారులు హెచ్చరిక బోర్డులను గమనిస్తూ ముందుకు సాగాలని తెలిపారు.

### హెల్మెట్స్ అందజేసిన సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ అధికారిని సన్మానించిన ఎస్పీ.

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర పోలీసు ప్రణాళిక మేరకు నిర్వహిస్తున్న ఈ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలకు స్పందించిన సూర్యాపేటకు చెందిన సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ యజమాని మల్లేష్ పోలీస్ సిబ్బందికి హెల్మెట్స్ అందించారు. ఈ సందర్భంగా హెల్మెట్స్ అందించినందుకు గాను పోలీసుల సమక్షంలో మల్లేష్ ను ఎస్పీ గారు సన్మానించారు.

ఈ ర్యాలీ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ లు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, నరసింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్మడ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, జానయ్య, ఆర్ఎస్ఐలు ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA

# ధాన్యం సేకరణ మార్గదర్శకాలను గుణంగా రైస్ మిల్లర్లు సహకరించాలి

## రాష్ట్ర వ్యవసా య, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి





**ప్రజా దీవెన నల్లగొండ:** రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించ డంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకా రం అందించాల్సిన అవసరం ఉం దని రాష్ట్ర వ్యవసాయ, రైతు సం క్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. శనివా రం ఆయన నల్గొండ కలెక్టర్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్ల ర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, ధాన్యం సేకరణ అధికారులతో స మీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్ర భు త్వం ఎక్కడా లేని విధంగా రై తుల కు అనేక సంక్షేమ పథకాలను అమ లు చేస్తున్నదని, రైతుబంధు, రైతు బీమాతో పాటు, కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొను గోలు చేస్తున్నదని, అందువల్ల ధా న్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితు లలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదన్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు, మి ల్లర్లు అందరూ రైతులను ఆదు కో వాల్సిన అవసరం ఉందని, ఈ వి షయంలో పూర్తి సహకారం అం దించాలని కోరారు. ఎఫ్ సిఐ ని బంధనల ప్రకారమే ధాన్యం కొను గోలు నిర్వహించడం జరుగుతున్న దని, అయితే రైతుకు, మిల్లర్లకు ఎ లాంటి సంబంధం ఉండదని, కొను గోలు కేంద్రానికి రైతుకు మాత్రమే సంబంధం ఉంటుందని, ఈ విష యంలో రైస్ మిల్లర్లు రైతులను ఇ బ్బంది పెట్టకూడదని కోరారు. తా లు, తరుగు వంటి సమస్యలు ఉం టే సంబంధిత అధికారుల ద్వారా చర్చించి పరిష్కరించుకోవాలని ఆ యన మిల్లర్ల కు సూచించారు. ధా న్యం సేకరణ కేవలం సీజన్లో మాత్ర మే ఉంటుందని, ఇది అందరి బా ధ్యత అని, ధాన్యం కొనుగోలు జరి గినన్ని రోజులు అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, ధాన్యం కొ నుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యా లు కల్పించాలని చెప్పారు. రైస్ మిల్లర్లకు సంబంధించి ఏమైనా స మస్యలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీ సుకువెళ్తామన్నారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొను గోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు.హరిత విప్లవం తర్వాత పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందు న ప్రతి సంవత్సరం సమస్యలు పె రుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల వైపు మల్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో 4 ల క్షలు ఎకరాల లో బత్తాయి పండి చగా, అది ఇప్పుడు 40 వేల ఎక రాలకు పడిపోయిందని, తిరిగి బ త్తాయి పండించాలని,రైతులు సం ఘటితంగా ఉండేందుకు రైతు ఉ త్పాదక సంస్థలను ఏర్పాటు చే యాలని, రైతు ఎప్పుడు ఒంట రి వాడిగా ఉండకూడదని అన్నారు.

రైతాంగం కష్టాల లో ఉన్నప్పుడు వారి కష్టాలను దూరం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందు కు అందరూ కృషి చేయాలన్నారు. ధాన్యం సేకరణలో రైతులు, అధికా రులు, మిల్లర్ల మధ్య సమన్వయం ఉండాలని, అధికారులు వంతుల వారిగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొను గోలు కేంద్రాలను సందర్శించి సమ స్యలు తెలుసుకొని పరిష్కరించా ల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మిల్లర్లకు సంబంధించిన బాయిల్డ్ రైస్ సమస్య ,ఇతర సమస్యలన్నిం టిని రాష్ట్రస్థాయిలో చర్చించి అవ సరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీ సుకువెళ్లి పరిష్కరించేందుకు చ ర్యలు తీసుకుంటామని ఆయన తె లిపారు. రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,, రై తు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గో పాల్ మాట్లాడారు. సమావేశం ప్రా రంభమైన వెంటనే రెవెన్యూ. అద నపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మా ట్లా డుతూ నల్గొండ జిల్లాలో ఈ య సంగి లో 5,58,000 ఎకరాలలో వ రి పంట సాగు చేయడం జరిగింద ని, ఇందులో 3,80,000 ఎకరాల లో దొడ్డు ధాన్యం, లక్ష 70 వేల ఎ కరాలలో సన్న ధాన్యం సాగు చేశా రని, మొత్తం 14 లక్షల మెట్రిక్ ట న్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుం దని అంచనా వేయడం జరిగిం ద ని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 439 కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేసేందుకు చర్యలు తీసుకు న్నామని, గత సంవత్సరంతో పో లిస్తే 136 కేంద్రాలు అధికంగా ప్రతి పాదించామని,ఇప్పటివరకు 330 కేంద్రాలు ప్రారంభించి 50 వేల మె ట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు అయిన వెల్లడించారు.మిల్లర్లు స మస్య వల్ల అన్లోడ్ కొంచెం ఆలస్య మైందని, శుక్రవారం చర్చల అనం తరం ఈ సమస్య పరిష్కారం అ యిందని, ఇక అన్లోడ్ వేగవంతం అయ్యేందుకు ఆస్కారం ఉన్నట్లు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌ కర్యాలన్ని కల్పించామని, అవసర మైన లారీలను కూడా ఏర్పాటు చే స్తున్నామని ఆయన చెప్పారు. అ నంతరం చైర్మన్ కోదండ రెడ్డి మీడి యా ప్రతినిధులతో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎవరు రైతుల ను ఇబ్బంది పెట్టకూడదు అన్నది తమ ఉద్దేశమని, అందువల్ల ప్రతి ఒక్కరూ రైతుకు సహకరించి స జావుగా ధాన్యం సేకరణ జరిగేలా చూడాలని కోరారు. అంతకుముం దు చైర్మన్ సమీక్ష నిర్వహించేందు కు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చైర్మన్ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భం గా ధాన్యం కొనుగోలు పై చర్చించా రు. ప్రభుత్వం ధాన్యం సేకరణ వి షయంలో జారీ చేసిన నిబంధనల ను కచ్చితంగా అమలు చేస్తే భ వి ష్యత్తులో రైతుకు మేలు కలుగు తుందని, కొనుగోలు కేంద్రాల నిర్వ హకులు మిల్లర్లకు సంబంధం లే కుండా చూసుకోవాలని, తరుగు, తేమ పేరిట రైతుల కు ఇబ్బందులు కలగకుండా ధా న్యం కొనుగోలు కేం ద్రంలోనే నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ భూభా రతి పెండింగ్ దరఖాస్తులు, సాదా బైనా మాల వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నా రు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మా ట్లాడుతూ మార్చి 15 వరకు భూ భారతి పెండింగ్ దరఖాస్తులు ప రి ష్కరించామని మాత్రమే ఉ న్నా యని సాదాబైనామ కేసులను ఎ ప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తె లిపారు. ఆదర్శ రైతు రామిరెడ్డి, రై స్ మిల్లర్ల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి శ్రీనివాస్, నల్గొండ కార్య దర్శి భద్రాద్రి రాములు, మిల్లర్ల స మస్యలను సమావేశం దృష్టికి తీ సుకువచ్చారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్ర వణ్ కుమార్ తదితరులు ఈ స మావేశానికి హాజరయ్యారు.

## భవన నిర్మాణ కార్మికుల సహజ మరణానికి రూ.5 లక్షల బీమా ఇవ్వాలి: సీఐటీయూ



**శాలిగౌరారం, ఏప్రిల్ 18:** భవన నిర్మాణ కార్మికుల సహజ మరణానికి ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలిశెట్టి గూడెంలో భవన నిర్మాణ కార్మికులను కలిసిన ఆయన, వారి సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సంక్షేమ బోర్డు కార్డులను వెంటనే రెన్యూవల్ చేయాలని,సి ఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులందరికీ నెలకు రూ.9,000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్లపల్లి వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గండమల్ల చిన లింగయ్య, కోతి దశరథ,బట్ట అంజయ్య, శేఖర్,ఆశా వర్కర్ బల్లెం నవనీత, కల్లూరి రేణుక, గుండ్లపల్లి శంకరమ్మ, గండమళ్ళ మరియమ్మ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**శాలిగౌరారం, ఏప్రిల్ 18:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామ సర్పంచ్ సుంచు నర్సింహా అన్నారు.అంబారిపేట గ్రామానికి చెందిన మందుల యాదయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.60 వేల రూపాయల చెక్కును శుక్రవారం సర్పంచ్ నర్సింహా లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్త రవీందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా విభాగం సభ్యులు, గ్రామ చీూఖ× నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తక్కళ్లపహాడ్‌లో అంగన్‌వాడీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే

**శాలిగౌరారం, ఏప్రిల్ 18:** శాలిగౌరారం మండలంలోని తక్కళ్లపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5 సంవత్సరాలు నిండిన చిన్నారులకు అసెస్మెంట్ నిర్వహించి గ్రేడ్ కార్డులు అందించారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ టోపీలు, సాష్‌లు ధరింపజేసి గ్రేడ్ కార్డులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ కట్టగూరి సురేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సిద్దీశ్వర్ రావు,పిడజి ప్రథమ్ ఎడ్యుకేషన్ ప్రతినిధి సిహెచ్ అరుణశ్రీ,అంగన్వాడీ టీచర్ ఉమామహేశ్వరీ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టవర్ నిర్మాణం ఆపాలి: కలెక్టరేట్ ముట్టడించిన టీఆర్ఎస్ శ్రేణులు



**శాలిగౌరారం ఏప్రిల్ 18:** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదారం కలాన్ టీఆర్ఎస్ పార్టీ మండల కార్మిక విభాగం అధ్యక్షుడు మామిడి రమేష్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం నల్గొండ కలెక్టరేట్‌ను ముట్టడించాయి.మాదారం గ్రామంలో ఎయిర్‌టెల్ 5జీ సెల్ టవర్ నిర్మాణ పనులను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ చంద్రశేఖర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. శాలిగౌరారం ఎస్సై, కానిస్టేబుళ్లు టవర్ నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపిస్తూ ఎస్పీ కార్యాలయంలోనూ వినతిపత్రం సమర్పించారు. టవర్ నిర్మాణం వల్ల స్థానికులకు ఇబ్బందులు తలెత్తుతాయని, అనుమతులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## సొంత స్థలం మీదికి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన

### స్థలానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి కోర్టును ఆశ్రయించా..

### రెక్కల కష్టంపై బ్రతికే తనకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి..



ప్రజా దీవెన కోదాడ: తమ సొంత స్థలం పైకి అనంతగిరి మండలం లకారం గ్రామానికి చెందిన నాయకులు బుర్ర పుల్లారెడ్డి, నరసింహారెడ్డి,సర్పంచ్ సురేందర్ రెడ్డి, స్టాలిన్, సుల్తాన్ లు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని కోదాడ పట్టణానికి చెందిన మెకానిక్ వేముల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. కోదాడ పరిధిలోని గుడిబండ రోడ్డుకు సర్వేనెంబర్ 552 లో 152 గజాల స్థలం 2008లో గఫూర్ మేస్త్రి వద్ద కొనుగోలు చేశానని స్థలం డాక్యుమెంట్లను చూపించారు. గత 50 ఏళ్లుగా లింకు డాక్యుమెంట్లు తో బ్యాంకు రుణాలు కూడా తీసుకున్నానని ఆయన పేర్కొన్నారు. కాగా తన స్థలం వెనకాల ఉన్న ఈ నాయకులు తమ ప్లాట్లకు మరింత ధర రావాలని దురుద్దేశంతో దారి పేరుతో కబ్జాకు యత్నిస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయం నుండి జెసిబిలను తెప్పించి తన స్థలంలో ఉన్న డబ్బాలను తొలగించారని వెల్లడించారు. కాగా తనకున్న ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించగా తన స్థలం వద్దకు వచ్చేందుకు హక్కు లేదని ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ ను విలేకరుల సమావేశంలో చూపించారు. మున్సిపల్ కమిషనర్ కు సైతం ఇంజక్షన్ ఆర్డర్ ను అందజేశానన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆ స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు వద్దని మున్సిపాలిటీ అనుమతితో బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని శాశ్వత కట్టడాలు చేసుకోవాలని సూచించినట్టు తెలిపారు. 25 వ వార్డు నాయకులు సయ్యద్ బాబా వేముల శ్రీనివాస్ కు మద్దతుగా మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ హయాంలో కబ్జాలు చేసిన వారే మళ్లీ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి కబ్జాలకు ఒడిగాడుతున్నారని వేముల శ్రీనివాస్ సొంత స్థలంపై లకారానికి చెందిన బుర్ర పుల్లారెడ్డి,నరసింహారెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంట ఉండి కబ్జాలకు పాల్పడ్డారని మళ్ళీ వాళ్లే ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తిరిగి కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం స్థలానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లు ఉన్న వారి స్వార్థం కోసం రెక్కల కష్టంపై బతికే శ్రీనివాస్ ను అన్యాయం చేయాలని చూస్తున్నారని ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు ఆ స్థలం కావాల్సి వస్తే మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లిస్తే ఇస్తామని తెలిపారు. దౌర్జన్యాలకు ఒడిగడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు..

## భవిష్యత్ ఆశాకిరణం కవితక్క

### ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతాం

### జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్



**ప్రజా దీవెన, తుంగతుర్తి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే ఆశాకిరణం కవితక్క మాత్రమేనని, బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వాల నిర్లక్షవైఖరిపై పోరాటాలు జరుపుతామని తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు శనివారం తుంగతుర్తి నియోజకవర్గ తిరుమలగిరి మండల కేంద్రంలో కవిత పెట్టబోయే కొత్త పార్టీ ఆవిర్భావ సభ ప్రచారం లో భాగంగ వివిధ మండలాల్లో పోస్టర్ ఆవిష్కరణలు చేశారు, ఈ సందర్భంగా సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఆవిర్భావ సభ కు పెద్దసంఖ్యలో ప్రజలను తరలించాలని సూచించారు, రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులపై ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తోంది అన్నారు, పుష్కర కాలం గా జరిగిన పాలన ప్రజలకు ఫలాలు అందించలేదని ,సంపూర్ణ తెలంగాణ కోసం ఉద్యమించి సామాజిక తెలంగాణ సాధించుకునే వరకు పోరాడుతామని కవితక్క నేతృత్వం లో ప్రభుత్వ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా జాగృతి శ్రేణులు పనిచేయాలని కోరారు , ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి , రాష్ట్ర నాయకులు మందడి సోమిరెడ్డి తో పాటు ఆయా మండలాల మండల, జిల్లా నాయకులు జి శ్యామ్ నాయక్, ఎన్ చిరంజీవి, పి మహేష్, విప్లవ కుమార్,మహేశ్వరి , సై దమ్మ , జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బడి వద్దు . ప్రభుత్వ బడి ముద్దు



**ప్రజా దీవెన దేవరకొండ :** ప్రభుత్వ పాఠశాలలో చేరండి భవితకు బంగారు బాట వేయండి గువ్వల గుట్ట గ్రామపంచాయతీలోని విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులకు బడి బాట మన ఊరు మన బడి బాట కార్యక్రమంలో భాగంగా గత ఏడు సంవత్సరాల నుంచి మూతపడిన ప్రైమరీ స్కూల్ కు తిరిగి ప్రారంభించబోతున్నాము కావున ఇట్టి విషయాని గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి విజయవంతంగా చేయాలని మనవి చేసుకుంటున్నాము శనివారం గువ్వలగుట్ట గ్రామ సర్పంచ్ రమావత్ సైదమ్మహనుమా నాయక్ మరియు వార్డ్ సభ్యులు ఉప సర్పంచ్ గారు మరియు పంచాయతీ సెక్రెటరీ అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు రేషన్ డీలర్ మరియు గ్రామస్తులు అందరూ కలిసి కట్టుగా ఈ కార్యక్రమంలో పాల్గొని మంగళం వారం రోజు నుంచి గ్రామంలో ఇంటింటికి తిరిగి బడి పిల్లలని గుర్తించి సర్వే చేసుకుంటాము దేవరకొండ శాసనసభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించే నేనావత్ బాలు నాయక్ నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికీ ఇట్టి సందేశాన్ని వారి దృష్టికి తీసుకెళ్తున్నాము మరియు ఇద్దరు టీచర్లను అలాట్మెంట్ చేయాలని కోరుకుంటున్నాము పేదలకు చెందే ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా గ్రామంలో తిరుగుతూ వాళ్లకు చెందుతుందా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకుంటాము అర్హులైన వాళ్లందరికీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు సక్రమంగా చెందేలా చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ సైదమ్మ హనుమా నాయక్ సూచించారు. ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలంటూ విద్యార్థి తల్లిదండ్రులు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉ ప సర్పంచ్ విజయ వార్డ్ సభ్యులు సోమని సురేష్ రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ వారోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేయాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్




**ప్రజా దీవెన నల్లగొండ:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి 26 వరకు "సం క్షేమ వారోత్సవాన్ని" నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంక్షే మ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న "సంక్షేమ వారోత్సవం" పై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే విషయంపై సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించాలని చెప్పారు. ముఖ్యంగా అన్ని సంక్షేమ విద్య సంస్థల విద్యార్థులకు క్విజ్, డిబేట్, డ్రాయింగ్ , పెయింటింగ్ నిర్వహించాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో పెయింటింగ్ వేయిం చాలన్నారు. ఈ నెల 20న అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో కిచెన్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని,కిచెన్ క్లీనింగ్ పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. రిపేర్లకు సంబంధించి అంచనాలతో సహా సోమవారం లోపు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వినూత్నంగా అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో సోలార్ ఏర్పాటు, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటుకు ప్రయత్నం చేయాలన్నారు. అలాగే విద్యార్థులలో నైపుణ్యాల అభివృద్ధిలో భాగంగా కెరీర్ కౌన్సిలింగ్ కు సంబంధించి కార్యక్రమాలు చేపట్టాలని, వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని ప్రతిరోజు 3 గంటల లోపు పంపించాలని, వచ్చే సంవత్సరం విద్యార్థుల యూనిఫామ్ కోసం ఇప్పుడే కొలతలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ వారోత్సవాల్లో స్థానిక సర్పంచ్,ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవంలో భాగంగా నిర్వహించే రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు: ఏప్రిల్ 20 న అన్ని వెల్ఫేర్ విద్యాసంస్థల్లో వంటశాలలు, శానిటేషన్ పై సమగ్ర శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలి. అధికారులు విద్యాసంస్థలను సందర్శించి పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించాలి. ఏప్రిల్ 21 న వెల్ఫేర్ విద్యార్థుల కోసం క్విజ్, డిబెట్, చిత్రలేఖనం వంటి పోటీలతో టాలెంట్ ఫెస్ట్ నిర్వహించి సృజనాత్మకతను, మేధస్సును ప్రోత్సహించాలి.

ఏప్రిల్ 22 న హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులపై దృష్టి పెట్టి అంచనాలు సిద్ధం చేసి, తగిన అనుమతులు తీసుకుని, వేసవి సెలవుల్లో పనులను పూర్తి చేయాలి. ఏప్రిల్ 23 న తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాలు (ర్గుపీం) నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించాలి. విద్యా ప్రతిభను ప్రోత్సహించాలి. ఏప్రిల్ 24 న యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రభుత్వ పథకాలను వివరించాలి. ఏప్రిల్ 25 న విద్యార్థుల కోసం క్రీడలు, కళలు, సంగీతం, డిజిటల్ లిటరసీ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలతో సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి. ఏప్రిల్ 26 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని హాస్టళ్లలో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో "బడి బాట" కార్యక్రమం నిర్వహించాలి. జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని సూచించారు.

ప్రజాప్రతినిధులను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు, సంక్షేమ కా ర్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదన పు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మా ణ శాఖ పిడి రాజ్ కుమార్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా వ్య వసాయ అధికారి శ్రవణ్ కుమార్ , మైనార్టీ సంక్షేమ అధికారి విజయేం దర్ రెడ్డి, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్ సి ఓ లు, తదిత రులు హాజరయ్యారు.

# చిన్న చేతులు....పెద్ద సాయం



**ప్రజా దీవెన, కట్టంగూర్:** నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల పరిధిలో ని మల్లారం ప్రాథమిక పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు సమ్మెటి తి రుమలేష్ గౌడ్ కుమారుడు వికాస్ ప్రణయ్ (7వ తరగతి) తన యొ క్క కిడ్డీ బ్యాంకు పొదుపు డబ్బులు రూ. 10వేలను తన తాతగారైన స మ్మెటి బజారు గౌడ్ జ్ఞాపకార్థం మ ల్లారం ప్రాథమిక పాఠశాల విస్తరణ నిధికి డొనేట్ చేశారు. పాఠశాల ఆ వరణలో జరిగిన ప్రత్యేక కార్యక్ర మంలో మల్లారం గ్రామ సర్పంచ్ పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్ కి ఈ యొక్క నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఇంత చి న్న వయసులోనే ఇంత పెద్ద మన సును చాటుకున్న వికాస్ ప్రణయ్ మనమందరం గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో మరికొందరు దాత లు ముందుకు వచ్చి సహకరించా లని గ్రామ సర్పంచ్ కోరారు. ప్రధా నోపాధ్యాయులు మాట్లాడుతూ ఇ ప్పటికే కొంతమంది దాతలు ముం దుకు వచ్చారని వారికి సంద ర్భంగా గ్రామస్తుల తరపున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కట్టంగూర్, నకిరేకల్ ఎం ఈఓ లు అంబటి అంజయ్య, మేక నాగయ్య, ొాాాజ చైర్పర్సన్ అబ్బ గోని శైలజఅనిల్, పా ల్గొన్నారు.

# విద్యార్థులకు అపర జ్ఞానాన్ని అం దించండి

## రీజనల్ జాయింట్ డైరెక్టర్ సోమి రెడ్డి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల మర్రిగూడ లో విద్యార్థులకు అ ల్పాహారాన్ని అందజేసే కార్యక్రమం లో తెలంగాణ విద్యాశాఖ ఆర్జెడి శ్రీ సోమిరెడ్డి, యూత్ ఫర్ సేవ ఫౌం డేషన్ మేనేజర్ అరవింద్ ఆధ్వ ర్యంలో పాఠశాలలోని విద్యార్థుల కు సుమారు రూ. 1500 విలువ గల స్కూల్ బ్యాగ్ కిట్ అందజేశారు. ఆర్జెడి సోమిరెడ్డి తన సొంత ని ధులతో పాఠశాలలోని సుమారు 100 మంది విద్యార్థులకు డిక్షనరీ లను అందజేశారు. ఈ డిక్షనరీ లో ని పదాలను వేసవికాలంలో సమ యం వృధా చేసుకోకుండా నేర్చుకొ ని ఆంగ్లం పైన పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా విద్యా ధికారి బొల్లారం బిక్షపతి, మండల విద్యాధికారిణి శ్రీమతి కత్తుల అ రుంధతి,పి ఆర్ టియుటిఎస్ రా ష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి సుం కరి బిక్షం గౌడ్, పి ఆర్టియు నల్ల గొం డ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నా రాయణ రెడ్డి, జానా రెడ్డి, మాజీ అ ధ్యక్షులు డివిఎస్ ఫణి కుమార్, మర్రిగూడ ఉన్నత పాఠశాల కాంప్లె క్స్ ప్రధాన ఉపాధ్యాయులు అం డెం శ్రీనివాస్ గౌడ్, స్థానిక కార్పొ రేటర్ బొజ్జ శంకర్, ొాాాజ కమిటీ చైర్మన్ మంజుల, పి ఆర్ టి యు పత్రిక సంపాదకవర్గ సభ్యులు గా దె వెంకటరెడ్డి,నల్లగొండ రూరల్ శా ఖ ప్రధాన కార్యదర్శి బొడ్డు నాగ య్య నల్లగొండ అర్బన్ శాఖ అధ్య క్షుడు వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, ప్రతీ క్ ఫౌండేషన్ బొట్టుగూడ పాఠశాల ఏవో సుధారాణి రిటైర్డ్ ప్రిన్సిపల్ న ల్గొండ బాలికల జూనియర్ కళా శాల, పాఠశాల ప్రధానోపాధ్యాయు లుబత్తుల భాస్కర్, పాఠశాల ఉ పా ధ్యాయిని ఉపాధ్యాయులు లలిత, శ్రీనివాసచారి, శ్రీమతి సుమలత, శ జ్యోతి ప్రకాష్, ఆండాలు, సి ర్ పి శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వీయ నియంత్రణతో రోడ్డు ప్రమా దాలను నివారించాలి

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ప్రజా, పాలన 99ప్రణాళికలో భాగంగా జి ల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదే శాలతో టూ టౌన్ పోలీస్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని గడియారం సెంటర్లో వాహనదారులకు ప్రత్యేక సూచ నలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ లక్ష్మ య్య మాట్లాడుతూ ప్రమాదం ఎ ప్పుడు వస్తుందో తెలియదని జాగ్ర త్తే ప్రాణరక్షణ అని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత పా టించాలని సూచించారు. టూ టౌ న్ ఎస్సై సైదులు మాట్లాడుతూ ఆ టో, టాక్సీ డ్రైవర్లు, బైక్ రైడర్లతో ప్ర త్యేక సమావేశాలు ఏర్పాట్లు చేస్తు న్నామని జీబ్రా క్రాసింగ్ వినియో గం, రోడ్డు దాటే నియమాలపై ప్రజ లకు డెమో ద్వారా వివరించామని తెలిపారు. విద్యా ర్థుల ద్వారా త ల్లిదండ్రులకు హెల్మెట్ సందేశం చే రవే యాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై విజయ భాయి, పోలీసులు, వాహనదారు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రతిపక్షాల వైఖరిని నిరసిస్తూ మహిళ మోర్చ ఆధ్వర్యంలో ధర్నా



**ప్రజా దీవెన, నల్గొండ టౌన్:** మహి ళల సాధికారతకు అడ్డంకిగా నిలు స్తున్న కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ కూ ట మి వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ శని వారం నల్గొండ జిల్లా కేంద్రంలో మ హిళా మోర్చా నాయకురాలు బీ జేపీ నాయకులు, కార్యకర్తలు కాం గ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళల రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తూ, మహి ళలకు న్యాయం చేయకుండా కేవ లం రాజకీయ లాభాల కోసం మా త్రమే మాట్లాడుతోంది. దేశంలో మ హిళలకు సమాన హక్కులు కల్పిం చాలన్న నిజమైన సంకల్పం కాంగ్రె స్‌కు ఎప్పుడూ లేదని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. ఈ సం దర్భంగా నిరసనతో , తమ ఆగ్ర హా న్ని వ్యక్తం చేశారు. మహిళల అభి వృద్ధికి అడ్డంగా నిలిచే శక్తులపై పో రాటం కొనసాగిస్తామని హెచ్చరిం చారు. బీజేపీ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో కీలక నిర్ణ యాలు తీసుకుంటూ, మహిళల రిజర్వేషన్ బిల్లును అమలు దిశగా తీసుకెళ్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, మహిళల ఆశలను వమ్ము చేస్తోంది అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా మోర్చా నల్గొండ పట్టణ అధ్యక్షు రాలు గుగులోతు తార, మహిళా మోర్చా పట్టణ ప్రధాన కార్యద ర్శులు, పాలకూరి రమాదేవి, అ యితరాజు నాగేశ్వరి, మాజీ కౌన్సిలర్ దాసోజు అరుణ, బీజేపీ నాయకురాలు దుగ్యాల మనమ్మ, బిజెపి నాయకురాలు గోలి మహే శ్వరి, వన్ టౌన్ బిజెపి నాయకు రాలు ముంత పద్మ, గుండెబోయిన స్వాతి, బోత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విబిజిరామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను పునరుద్ధరించాలాని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ వ్య వసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఆర్ డిఎ పిడి శేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సం దర్భంగా ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు కావడం వలన వందలాది కుటుంబాలకు వ్యవసాయ పనులు లేని కాలంలో వంద రోజుల పని ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ పనికి కావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వమే 90శాతం భరించడం వలన గ్రామ పంచాయితీ సైన, రాష్ట్ర ప్రభుత్వం పైన ఏలాంటి ఆర్థిక భారం లేకుండా అభివృద్ధి పనులు అమలు చేసే అవకాశం ఇప్పటి వరకు ఉన్నది. దూర ప్రాంతాలకు వెళ్ళితే లోకల్ కిరాయిలు, త్రాగు నీటికి, . పనిముట్లు సాన పట్టుకోవడానికి ప్రత్యేకమైన అలవెన్సులు కూడా వేతనంతో పాటు కూలీలకు ఇచ్చేవారు. ఈ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు, రైతు వేదికలు, కాకతీయమిషన్ పేరుతో చెరువులు బాగుచేసుకోవడం, పంచాయితీ, స్కూల్ బిల్డింగ్లు నిర్మాణంతో పాటు వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పేదలు చేసుకున్నారు. చదువుకున్న పిల్లలు మేట్లు, ఫీల్అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు వంటి ఉద్యోగాలు మన గ్రామంలో పొందినారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబి–జి రామ్ జి కొత్త చట్టం వలన పని దినాలు 125రోజులకు పెంచాము అని ప్రచారం చేస్తున్నారు. కానీ వాస్తవంగా దీనికి ఇచ్చే నిధులు బాధ్యత నుండి తప్పుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు భరించాలని నిర్ణయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వడానికి అవకాశం ఉంది. లేకపోతే పని అగిపోతుంది. వ్యవసాయ సీజన్లో 60రోజుల పని ఆపాలని నిర్ణయం చేశారు. మహాత్మ గాంధీ గారి పేరును తోలగించారు. పైన పేర్కొన్న ఉద్యోగాలు, కూలీల అలవెన్సులు ఉంటాయి అనే గ్యారంటీ లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కుటుంబాలకు, వాళ్ళు చెప్పిన పనులను మాత్రమే గ్రామ పంచాయితీలు పెట్టాలని నిర్ణయం చేశారు. కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో మాత్రమే కూలీల వేతనాలు వేస్తారట ఇంత ప్రమాధకరమైన ఈ చట్టాన్ని రద్దు చేసి మన గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడే పాత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి అమలు చేయాలని పంచాయితీ తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు పెండింగ్ బిల్లుల వెంటనే చెల్లించాలని, రెండు పూటల ఫోటోల విధానం రద్దు చేయాలని పనిచేసే చోట మంచి నీరు మెడికల్ కిట్టు , వార వారం పే స్లిప్స్ ఇవ్వాలని కోరుతూ ఏప్రిల్ 21 నుండి 25 వరకు అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షులు బోజ్జ చిన్న వెంకులు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్ కత్తుల లింగస్వామి చింతపల్లి లూర్దు మారయ్య, రవి నాయక్ పాల్గొన్నారు

# రక్తదానం మహా దానం

## అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది : కిషోర్



**ప్రజా దీవెన,కోదాడ :** అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేసినట్లయితే మరి ఒకరి ప్రాణం కాపాడవచ్చు అని పిఐఎల్ గ్యాస్ పైప్ లైన్ ఇంచార్జ్ పివిఎస్ కిషోర్ అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన చెడపంగు జయరాజు హుజూర్ నగర్ నుండి సింగారం రోడ్డు మధ్యలో ద్విచక్ర వాహన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కాలు విరగటంతో కోదాడ సురేష్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ నందు శుక్రవారం ఆపరేషన్ నిర్వహించటానికి అత్యవసరంగా ఏబి పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో పిఐఎల్ గ్యాస్ పైప్ లైన్ జనరల్ మేనేజర్ అబ్దుల్ ముజీబ్ జయరాజుకు బ్లడ్ ఇచ్చారు. జయరాజు కుటుంబం సభ్యుల తరఫున వారికి ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఐఎల్ గ్యాస్ పైప్ లైన్ ఇంచార్జ్ పివిఎస్ కిషోర్, లీడ్ మేనేజర్ కే శివ కుమార్, లెనిన్ కుమార్, కే రాజు బాబు, సాయి బాబా, తదితరులు జయరాజును పరామర్శించారు.

# గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

## నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ గారి కుటుంబానికి తెలంగాణ పోలీస్ శాఖ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర డై రెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరా బాద్ ఆదేశాల మేరకు, విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సి బ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీస్ విధవ నిధి (ఔఐసశీష జశీతీజూబం ఖీబఅం) ద్వారా మొత్తం రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) మంజూరు చేయబ డింది. ఈ నిధి నుండి మంజూరైన చెక్కును, మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ సతీమణి షాహినా బేగంకు జిల్లా పోలీస్ కా ర్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది తమ విధుల్లో ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి సిబ్బంది సేవలను ప్రభు త్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు. విధుల్లో ఉండగా మర ణించిన పోలీస్ సిబ్బంది కుటుం బాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, వారి సంక్షే మం కోసం పోలీస్ శాఖ నిరంతరం సహకారం అందిస్తుందని పేర్కొ న్నా రు. ఈ కార్యక్రమంలో సూపర్డెం ట్ షబ్బీర్,పోలీస్ అధికారులు, సి బ్బంది మరియు కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారీ ఐలయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ మండలం జి చెన్నారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలిం చి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రెండు పూటలా ఫోటోలు తీసే విధానం రద్దు చేయాలని పని ప్రదేశాలలో మెడికల్ కిట్టు మంచినీటి సదుపాయం కల్పించాలని గడ్డపార పారా తట్టలు పనిముట్లు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రెండు పూటలా ఫోటోలు విధానం రద్దు చేయాలని ఈనెల 21 నుండి 25 వరకు అన్ని మండల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు వల్కి భారతమ్మ ఉపాధ్యక్షులు గని పెల్లి అలీస్వామి, కార్యదర్శి దర్శనం రామదేవి సహాయ కార్యదర్శి ఉప్పునూతల కవిత కోశాధికారి మైలపాక జ్యోతిను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కట్ట అంజ య్య ఫీల్డ్ అసిస్టెంట్ సునీత ఉపా ధి హామీ కూలీలు ఊశయ్య సైదు లు జ్యోతి మంగమ్మ అలివేలు విజ యనిర్మల లలిత తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జోరుకి బ్రేక్..

## ఉత్కంఠపోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌దే గెలుపు

## చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు

## ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం

ఐపీఎల్ 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. కేఎల్ రాహుల్ (57), స్టబ్స్ (60 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు మెరిపించాడు. రెండు సిక్సర్లు కొట్టి ఢిల్లీకి విజయాన్ని అందించాడు. ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం. అటు ఢిల్లీకి మూడో విజయం. వరుసగా రెండు మ్యాచులు నెగ్గిన బెంగళూరు.. మూడో మ్యాచ్‌లో ఓడిపోయింది. బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి ఓపెనర్లు విరాట్ కోహ్లి, ఫిల్ సాల్ట్ శుభారంభం అందించినప్పటికీ.. ఢిల్లీ బౌలర్లు మధ్య ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి స్కోర్ వేగాన్ని కట్టడి చేశారు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లి (19), సాల్ట్ (63) తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడారు. మొదటి ఓవర్లోనే 13 పరుగులు రాబట్టి ఇన్నింగ్స్ వేగంగా మొదలుపెట్టారు. అయితే లుంగీ ఎంగిడి వేసిన 6వ ఓవర్లో కోహ్లి భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా ఫిల్ సాల్ట్ నిలకడగా ఆడుతూ 38 బంతుల్లో 63 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) చేశాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో సాల్ట్ ఔట్ కావడంతో ఆర్సీబీ ఇన్నింగ్స్ స్లో అయ్యింది. ఇక మధ్య ఓవర్లలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ బెంగళూరు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. రజత్ పాటిదార్ (8), దేవదత్ పడిక్కల్ (18) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. అక్షర్ పటేల్ కీలకమైన సమయంలో టిమ్ డేవిడ్ (26) వికెట్ తీసి ఆర్సీబీని దెబ్బతీశాడు. చివరి 5 ఓవర్లలో ఆర్సీబీ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారని అనుకున్నా.. టీ నటరాజన్, లుంగీ ఎంగిడి అద్భుతమైన యార్కర్లతో ఆర్సీబీ బ్యాటర్లను కట్టడి చేశారు. 19వ ఓవర్లో కేవలం 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఢిల్లీ పైచేయి సాధించింది. చివరి ఓవర్లో భువనేశ్వర్ కుమార్ క్రీజులోకి వచ్చి ఒకట్రెండు పరుగులు తీయడంతో బెంగళూరు స్కోరు 175కి చేరింది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీయగా, ఎంగిడి, ముఖేష్ కుమార్ చెరో వికెట్ పడగొట్టారు. ఇక 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైత్రయాత్రకి బ్రేక్ వేసింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో.. చివరికి ఢిల్లీనే విజయం వరించింది. 176 రన్స్ టార్గెట్‌ను ఢిల్లీ జట్టు 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసింది. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) చరిత్ర సృష్టించింది.



ఐపీఎల్ చరిత్రలోనే ఒకే వేదికగా 100 మ్యాచ్‌లు ఆడిన తొలి జట్టుగా నిలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఈ ఫీట్ సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీకి ఇది 100వ మ్యాచ్. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే జట్టు కూడా ఈ ఫీట్ సాధించలేదు. కోల్‌కతానైట్‌రైడర్స్, ముంబై ఇండియన్స్ తమ హోమ్ గ్రౌండ్స్ 90 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడి తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐపీఎల్ 2008లో ఇదే రోజు(ఏప్రిల్ 18న) చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సీబీ తొలి మ్యాచ్ ఆడింది. సరిగ్గా 18 ఏళ్ల తర్వాత ఇదే రోజు చిన్నస్వామి స్టేడియం వేదికగా 100వ మ్యాచ్‌ను పూర్తి చేసుకుంది. ఈ 100 మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ 49 గెలిచి 46 మ్యాచ్‌ల్లో ఓడింది. 4 మ్యాచ్‌ల్లో ఫలితాలు తేలలేదు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ 98 మ్యాచ్‌లు ఆడి 54 గెలిచింది. 42 మ్యాచ్‌ల్లో ఓడిన కేకేఆర్.. రెండింటిలో ఫలితాలు తేలలేదు. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై 95 మ్యాచ్‌లు ఆడి 58 గెలిచింది. మరో 37 మ్యాచ్‌ల్లో ఓడింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా 89 మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ 39 గెలిచి 49 మ్యాచ్‌ల్లో ఓడింది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ 80 మ్యాచ్‌లు ఆడి 53 గెలిచింది.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. టిమ్ డేవిడ్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26) పర్వాలేదనిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ టోర్నీలో ఆర్‌సీబీ ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడి 4 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై శుభారంభం చేసిన ఆర్‌సీబీ సీఎస్‌కే, లక్నో సూపర్ జెయింట్స్‌లను ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది.



## తప్పుగా అర్థం చేసుకున్న నెటిజన్లు

### జర్మనీ మోడల్ లిజ్లాజ్ వివరణ

జర్మనీ మోడల్ లిజ్లాజ్ ఒక్క రోజులో సోషల్? మీడియాలో పాపులరైంది. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఆమె పోస్టుకు లైక్ రావడంతో లిజ్లాజ్ పేరు ఒక్కసారిగా వైరల్? అయింది. ఆమె పోస్ట్?కు లైక్? కొట్టండంతో నెటిజన్లు కోహ్లిని ట్రోల్ చేస్తున్నారు. దీనిపై లిజ్లాజ్ స్పందిస్తూ కోహ్లిపై విమర్శలు రావడం తనకు బాధగా అనిపించిందని తెలిపింది. విరాట్? కోహ్లి తన పోస్ట్?ని లైక్? చేసినందుకు చాలా సంతోషపడ్డానని లిజ్లాజ్? తెలిపింది. "విరాట్ కోహ్లి నా ఫొటోని లైక్ చేసినప్పుడు ముందుగా నేనెంతో సంతోషించాను. ఆ తర్వాత ఆ పోస్ట్‌ని ఆయన అన్‌లైక్ చేశారు. అనుకోకుండా నేను పాపులర్ అయినందుకు ఆనందమే కానీ, తర్వాత బాధగా అనిపించింది. ఈ ఒక్క లైక్ సోషల్ మీడియాలో ఇంత పెద్ద స్టోరీ అవుతుందని అనుకోలేదు. నా ఫొటోని కోహ్లి లైక్? చేసినందుకు ఇంతగా ట్రోల్ చేస్తారనుకోలేదు. ఆ లైక్ వెనక కోహ్లికి ఏ దురుద్దేశం లేకపోయినా నెటిజన్లు తప్పుగా అర్థం చేసుకున్నారు. ఏదేమైనా నా ఫొటోని స్టార్ క్రికెటర్ లైక్ చేసినందుకు గర్వంగా అనిపించింది" అని లిజ్లాజ్ పేర్కొంది. ఈ జర్మనీ మోడల్ లిజ్లాజ్? ఐపీఎల్ మ్యాచ్‌లను తెగ ఇష్టపడుతుంది. అందులోనూ ఆర్సీబీకి వీరాభిమాని అని గతంలో చెప్పింది. తాజాగా లిజ్లాజ్ ఆర్సీబీ జెర్సీ ధరించి పాటపాడుతున్న ఓ వీడియోని ఇన్‌స్టాలో పోస్టు చేసింది. దీంతో నెటిజన్లు 'ఆర్సీబీ తదుపరి ఆడనున్న మ్యాచ్‌కి మీరు వస్తున్నారా?' అంటూ ఆ వీడియోకు నెటిజన్ కామెంట్ పెట్టారు. 'కచ్చితంగా ఒక రోజ వస్తాను' అని లిజ్లాజ్ ఆ కామెంట్?కు రిప్లై ఇచ్చింది. లిజ్లాజ్ జనవరి 30న తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫొటోలను షేర్ చేసింది. గోల్డెన్ అవర్ షాట్స్ అంటూ సూర్యాస్తమయం వేళ దిగిన ఆ ఫొటోలకు విరాట్ కోహ్లి లైక్ కొట్టినట్లు నెటిజన్లు గుర్తించారు. ఈ వార్త బయటకు రాగానే అసలు ఈ లిజ్లాజ్ ఎవరు? అని గూగుల్ చేయడం మొదలుపెట్టారు. లిజ్లాజ్ జర్మనీకి చెందిన ఒక వ్లాగర్ ,సింగర్ అని తెలుసుకున్నారు. ఈమె ఎంఎస్సీ సైకాలజీ పూర్తి చేసింది. ఇన్?స్టాగ్రామ్?లో ఆమెకు సుమారు 4.27 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. విరాట్ కోహ్లి లాంటి సెలబ్రిటీలు పొరపాటున స్క్రీన్ స్క్రోల్ చేస్తున్నప్పుడు లైక్ బటన్ ప్రెస్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం విరాట్ కోహ్లి అంతర్జాతీయ స్థాయి సెలబ్రిటీ కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల వారిని ఆయన ఫాలో అవుతుంటారని, అందులో భాగంగానే లైక్ కొట్టి ఉండొచ్చని అంటున్నారు. ఏది ఏమైనా, ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న వేళ కోహ్లికి సంబంధించిన ఈ చిన్న విషయం కూడా పెద్ద సెన్సేషన్?గా మారింది. భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్ని ఇష్టపడే విదేశీయులు చాలామందే ఉన్నారు. తానూ ఈ జాబితాలో ఉన్నానంటోంది లిజ్లాజ్. ఆమెకు మన దేశమంటే ఎంతిష్టమంటే ఇప్పటికే ఇక్కడి కట్టూ-బొట్టును నేర్చుకుంది. సంస్కృతీ సంప్రదాయాల్ని ఒంటబట్టించుకుంది. ఆమె భారత పర్యటనకు వచ్చిన ప్రతిసారీ వారాలు, కొన్నిసార్లు నెలల తరబడి ఇక్కడే ఉండేందుకు ఆసక్తి చూపుతుంది. దిల్లీ, ముంబయి, బెంగళూరు, గోవా ఇలా ఇప్పటికే చాలా ప్రదేశాలను చుట్టేసింది. ఇక్కడి దేవాలయాలను దర్శించుకుంటుంది. పెళ్లిళ్లకూ హాజరవుతుంటుంది. చీర కట్టుకొని, బొట్టు పెట్టుకొని సంప్రదాయబద్ధంగా తయారవడమంటే తనకు ఇష్టమని చెప్పింది. తన ఇన్‌స్టా పేజీలో పోస్ట్ చేసే ట్రావెల్ కంటెంట్‌లో ఇండియా టూర్‌కు సంబంధించినవే ఎక్కువగా ఉంటాయి.

# చెన్నైపై రైజర్స్ అద్భుత విజయం

## అభిషేక్, క్లాసెన్ అర్ధ సెంచరీలు

## రాణించిన మలింగ, నితీశ్

హైదరాబాద్ : ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) దుమ్మురేపింది. కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య శనివారం చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో హైదరాబాద్ 10 పరుగుల తేడాతో చిరస్మరణీయ విజయం సాధించింది. సొంతగడ్డపై తమకు తిరుగులేదని నిరూపిస్తూ హైదరాబాద్ సమష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 195 పరుగుల లక్ష్యఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 184/8 స్కోరుకు పరిమితమైంది. మాథ్యూ షార్ట్(34), ఆయూశ్(30) ఫర్వాలేదనిపించారు. ఇషాన్ మలింగ(3/29), నితీశ్‌కుమార్‌రెడ్డి(2/31) చెన్నై పతనంలో కీలకమయ్యారు. తొలుత అభిషేక్‌శర్మ(22 బంతుల్లో 59, 6ఫోర్లు, 4సిక్స్‌లు), క్లాసెన్(39 బంతుల్లో 59, 6ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీలతో హైదరాబాద్ 20 ఓవర్లలో 194/9 స్కోరు చేసింది. కంబోజ్(3/22), ఓవర్టన్(3/37) మూడేసి వికెట్లు తీశారు.




### బౌలర్లు కట్టుదిట్టంగా:

నిర్దేశిత లక్ష్యాన్ని కాపాడుకోవడంలో హైదరాబాద్ బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. గత మ్యాచ్‌ల్లో ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాలను నిర్దేశించినా..పేలవ బౌలింగ్‌తో మ్యాచ్‌లు కోల్పోయిన సన్‌రైజర్స్ ఈసారి అదరగొట్టింది. 195 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోవడంలో సన్‌రైజర్స్ బౌలర్లు సమిష్టిగా కదంతొక్కారు. ముఖ్యంగా ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్..ఆదిలోనే ఓపెనర్ శాంసన్(7) ఔట్ చేసి చెన్నైని దెబ్బతీయగా, మిడిల్‌లో మలింగ తన ప్రతాపం చూపించాడు.

గైక్వాడ్(19), షార్ట్(34), సర్ఫరాజ్‌ఖాన్(25)ను మలింగ పెవిలియన్ పంపగా, యువ బౌలర్లు సకీబ్ హుస్సేన్(1/32), ప్రఫుల్ హింగే(1/60) పరిణతి కనబరిచారు. హింగే భారీగా పరుగులు సమర్పించుకున్నా..సకీబ్ వైవిధ్యమైన పేస్‌తో చెన్నై బ్యాటర్లను సింగిల్స్‌కు పరిమితం చేశాడు. మొత్తంగా హైదరాబాద్ బౌలర్ల ధాటికి చెన్నై బ్యాటర్లు లక్ష్యఛేదనలో విఫలమై ఓటమి వైపు నిలువగా, వరుసగా రెండో విజయంతో సన్‌రైజర్స్ నాలుగో స్థానానికి దూసుకెళ్లింది.

### అభిషేక్, క్లాసెన్ రాణించగా:

టాస్ గెలిచిన చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్..హైదరాబాద్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. లీగ్‌లో ఫామ్‌లేమితో సతమతమవుతున్న ఓపెనర్ అభిషేక్‌శర్మ..చెన్నైతో పోరులో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ట్రావిస్ హెడ్(23)తో కలిసి జట్టుకు మెరుగైన శుభారంభాన్ని అందించాడు. ముకేశ్ చౌదరి రెండో ఓవర్ తొలి బంతికి సిక్స్‌తో మొదలుపెట్టిన అభిషేక్ అదే జోరు కొనసాగించాడు. హెడ్ జతగా చెన్నై బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మాథ్యూ షార్ట్ వేసిన ఐదో ఓవర్‌లో అభిషేక్ వీరంగం సృష్టించాడు. వరుసగా మూడు ఫోర్లకు తోడు రెండు భారీ సిక్స్‌లతో 15 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. మరో ఎండ్‌లో అవకాశం కోసం ఎదురుచూసిన హెడ్..ఈసారి ముకేశ్ భరతం పట్టాడు. ఈసారి తన వంతు అన్నట్లు ముకేశ్ లక్ష్యంగా హెడ్ మూడు ఫోర్లతో చెలరేగాడు.

ఇన్నింగ్స్ టాప్ గేర్‌లో దూసుకుపోతున్న తరుణంలో ముకేశ్ దెబ్బ కొట్టాడు. వరుస బంతుల్లో హెడ్‌తో పాటు కెప్టెన్ ఇషాన్ కిషన్(0)ను పెవిలియన్ పంపి చెన్నై శిబిరంలో జోష్ నింపాడు. ఫుల్ టాస్ బంతిని ఆడే క్రమంలో మిడాఫ్‌లో గైక్వాడ్ క్యాచ్‌తో హెడ్ ఔటైతే..కిషన్ అదే రీతిలో ఔటయ్యాడు. దీంతో అప్పటివరకు 75 స్కోరుతో మెరుగ్గా కనిపించిన హైదరాబాద్ పవర్‌ప్లే ముగిసే సరికి 75/2కు చేరుకుంది. ఇక్కణ్నుంచి చెన్నై బౌలర్లు కట్టడి చేసేందుకు పన్నిన వ్యూహాలు ఫలించాయి. ముఖ్యంగా ఓవర్టన్, అన్ముల్ కంబోజ్ పకడ్బందీ బౌలింగ్‌తో సన్‌రైజర్స్ ఒకింత ఒత్తిడిలోకి పడిపోయింది.

ఓవర్టన్ బౌలింగ్‌లో అభిషేక్ నిష్క్రమించగా, అనికేత్(2) కూడా అతన్నే అనుసరిస్తూ పెవిలియన్ చేరాడు. దీంతో సగం ఓవర్లు పూర్తయ్యేసరికి హైదరాబాద్ 112 పరగులకు 4 వికెట్లు కోల్పోయింది. ఈ తరుణంలో క్లాసెన్ కీలక భూమిక పోషించాడు. లోయార్డర్ బ్యాటర్లతో కలిసి క్లాసెన్ ఇన్నింగ్స్‌కు విలువైన పరుగులు జోడించే ప్రయత్నం చేశాడు. నితీశ్‌కుమార్(12)ను ఔట్ చేసి మరోమారు ఓవర్టన్...చెన్నైని పోటీలోకి తీసుకురాగా, క్లాసెన్ ఓవర్‌కు ఓ బౌండరీ చొప్పున ముందుకు సాగాడు.

ఓవర్టన్‌కు కొనసాగింపుగా కంబోజ్ కూడా జతకలువడంతో ఒక దశలో హైదరాబాద్‌కు పరుగుల రాక కష్టమైంది. పరిస్థితులకు ఎదురొడ్డి నిలుస్తూ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న క్లాసెన్‌ను పెవిలియన్ పంపిన కంబోజ్..ఆఖర్లో శివాంగ్(12), లివింగ్‌స్టోన్(1) బంతి తేడాతో ఔట్ చేశాడు. మొత్తంగా ఓవర్టన్, కంబోజ్ కట్టడితో హైదరాబాద్ ఆఖరి 5 ఓవర్లలో 40 పరుగులకే పరిమితమైంది.

### సంక్షిప్త స్కోర్లు

హైదరాబాద్: 20 ఓవర్లలో 194/9(అభిషేక్ 59, క్లాసెన్ 59, కంబోజ్ 3/22, ఓవర్టన్ 3/37),

చెన్నై: 20 ఓవర్లలో 184/8(షార్ట్ 34, ఆయూశ్ 30, మలింగ 3/29, నితీశ్ 2/31)


## ధోనీ అభిమానులకు శుభవార్త

టీమిండియా మాజీ కెప్టెన్, సీఎస్కే దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ అభిమానులకు ఓ శుభవార్త అందింది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభం నుంచి గాయం కారణంగా మైదానానికి దూరంగా ఉన్న ఎంఎస్ ధోనీ.. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరగబోయే మ్యాచ్ కోసం జట్టు సభ్యులతో కలిసి హైదరాబాద్ చేరుకున్నాడు. సీఎస్కే తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ఎంఎస్ ధోనీ టీమ్ బస్సులో ప్రయాణిస్తున్న వీడియోను పోస్ట్ చేయడంతో ఈ రాత్రి మ్యాచ్‌లో 'తలా' బరిలోకి దిగుతాడా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. చీలమండ గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఎంఎస్ ధోనీ కోలుకోవడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుందని గతంలో ఫ్రాంచైజీ పేర్కొంది. ప్రస్తుతం ఆ గడువు ముగియడం, జట్టుతో కలిసి ఆయన హైదరాబాద్‌కు ప్రయాణించడంతో అభిమానుల్లో ఆశలు చిగురించాయి. అయితే మైదానంలో ధోనీ ప్రాక్టీస్ సెషన్లను గమనిస్తే ఆయన ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. ఎంఎస్ ధోనీ నెట్స్‌లో కేవలం లైట్ ప్రాక్టీస్ మాత్రమే చేస్తున్నాడు. ధోనీ ఇంకా పూర్తి బలంతో బ్యాటింగ్ చేయడం లేదని.. కేవలం త్రో-డౌన్లను మాత్రమే ఎదుర్కొంటున్నాడని తెలుస్తోంది. అలాగే కీపింగ్ ప్రాక్టీస్ కూడా ఇంకా మొదలుపెట్టలేదని సమాచారం. గత మ్యాచ్‌లకు జట్టుతో ప్రయాణించని ధోనీ.. ఈ సారి హైదరాబాద్‌కు రావడం సానుకూల అంశమే అయినప్పటికీ.. ఆయన నేరుగా తుది జట్టులోకి వస్తాడా అన్నది సందిగ్ధంగానే ఉంది. ఐపీఎల్ చరిత్రలో 278 మ్యాచ్‌లు ఆడి 5,439 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్న ఎంఎస్ ధోనీ.. సీఎస్కేకు వెన్నెముక వంటి వాడు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్.. తమ సొంత మైదానంలో గెలవాలని పట్టుదలతో ఉంది. మరోవైపు వరుస విజయాల జోరు మీదున్న చెన్నై.. ధోనీ రాకతో మరింత ఉత్సాహంగా ఉంది. మరి 44 ఏళ్ల ఈ గ్రేట్ ఫినిషర్ ఉప్పల్ స్టేడియంలో మెరుపులు మెరిపిస్తారో లేదో మరికొద్ది గంటల్లో తేలిపోనుంది.



## శౌర్యువ్ దర్శకత్వంలో ....విజయ్ కొత్త ప్రాజెక్ట్

ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజండ్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో కీర్తి సురేశ్ హీరోయిన్.





## సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ శనివారం పట్టాలెక్కింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం రెగ్యులర్ షూటింగ్ నేటి నుంచి ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో 'లేడీ సూపర్ స్టార్' నయనతార కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి డైరెక్షన్‌లో నటించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పాన్-ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నెలనుంచే షూటింగ్ మొదలవుతుందని గతంలోనే ప్రకటించిన చిత్ర బృందం, ఈరోజు నుంచి కెమెరా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించింది. యాక్షన్ మరియు ఎమోషన్స్ కలయికగా రానున్న ఈ చిత్రం 2027 ప్రథమార్ధంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.







## బాలయ్యతో కొరటాల శివ మూవీ

ప్రస్తుతం కొరటాల శివ ఫోకస్ అంతా 'దేవర' సీక్వెల్ పైనే ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఎన్టీఆర్ బిజీగా ఉండడంతో కుదరడం లేదు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయి 'దేవర-2' మొదలవ్వడానికి కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టేలా ఉంది. ఈ ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, కొరటాల ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇప్పటికే ఈ కథను బాలయ్యకు వినిపించడం, దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కూడా జరిగిపోయాయని సమాచారం. అయితే నందమూరి అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న ఏంటంటే.. దేవర 2 కంటే ముందే ఈ సినిమా ఉంటుందా అంటే అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. ఎన్టీఆర్ డేట్స్ దొరికే వరకు వేచి చూడకుండా, బాలయ్యతో ఒక సెన్సేషనల్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కొరటాల భావిస్తున్నారు. ఇది టాలీవుడ్ వరకు పరిమితమవుతుందా లేక పాన్ ఇండియా రేంజ్‌లో ఉంటుందా అనే క్లారిటీ రావాల్సి ఉంది. అయితే బాలయ్య క్రేజ్ ఇప్పుడు నేషనల్ లెవల్‌లో ఉంది కాబట్టి, ఇది భారీ లెవల్‌లోనే ఉండే అవకాశం ఉంది.బాలయ్య లైనప్ చూస్తుంటే ఫ్యాన్స్‌కు పూనకాలు రావడం ఖాయం. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో ఒక సినిమా పట్టాలెక్కనుంది. అలాగే వివేక్ ఆత్రేయ, క్రిష్ వంటి దర్శకులతో సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ గ్యాప్‌లో కొరటాల శివ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుంది..? ఒకవేళ ఈ సినిమా గనుక మొదలైతే, కొరటాల శివ దర్శకత్వంలో చేయబోయే దేవర-2 మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందా అనేది తెలియాల్సి ఉంది. బాలయ్య మార్క్ యాక్షన్.. కొరటాల మార్క్ సోషల్ మెసేజ్ కలిసి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయో చూడాలి. మరి ఎన్టీఆర్ కంటే ముందే కొరటాల బాలయ్య సినిమాను పూర్తి చేస్తారా..? ఈ సినిమా పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుంది..? అనే విషయాలు తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే. మన బాలయ్య ఊపు చూస్తుంటే ఏదైనా సాధ్యమే అనిపిస్తోంది.

## వారణాసి కోసం పాట చిత్రీకరణ

కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నృత్యరీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: ఎంఎం కీరవాణి, కథ: కె విజయేంద్ర ప్రసాద్, ఎస్ఎస్ కంచి, మాటలు: దేవ కట్టా, ఛాయాగ్రహణం: పీఎస్ వినోద్.

## అన్ని షేడ్స్‌లో నటించాల్సిందే: రాశి

ఒకప్పుడు హీరోయిన్‌గా మెరిసిన రాశి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సందడి చేస్తున్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన కొత్త సినిమా 'పాపం ప్రతాప్' మూవీ సక్సెస్ మీట్‌లో అడిగిన ప్రశ్నలకు రాశి సమాధానాలిచ్చారు. 'నిజం సినిమాలో మీరు నెగెటివ్ క్యారెక్టర్‌లో నటించారు. తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు రాలేదు' అని ప్రస్తావించగా.. అది నెగెటివ్ అవుతుందని అనుకోలేదన్నారు. 'ఏ సినిమాలో ఎలాంటి పాత్ర కావాలన్నది నేను నిర్ణయించను. 'మిమ్మల్ని అనుకొనే ఈ సినిమాలోని పాత్ర రాశాను' అని పాపం ప్రతాప్ దర్శకుడు చెప్పారు. ఇలా ఎవరు చెప్పినా.. ఆయా పాత్రలు నచ్చితేనే నటిస్తా. అది పాజిటివ్ క్యారెక్టరా? నెగెటివ్ రోలా? అనేది పట్టించుకోను. ఏదైనా ఒకటే. ఓ నటిగా అన్నిరకాల షేడ్స్ ఉన్న రోల్స్ ప్లే చేయాలి. ఆ ఉద్దేశంతోనే 'నిజం'లో నటించా. కానీ, ఆ పాత్ర అంతగా నెగెటివ్ అవుతుందని అనుకోలేదు. ఇకపై ఏ రోల్ అయినా ప్రేక్షకులు అంగీకరించేవిధంగా ఉంటేనే చేస్తాను అని తెలిపారు. మహేశ్‌బాబు హీరోగా దర్శకుడు తేజ తెరకెక్కించిన చిత్రం 'నిజం'. ఇందులో గోపీచంద్ విలన్‌గా నటించారు. రాశి కూడా నెగెటివ్ ఛాయలున్న పాత్రలో కనిపించి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. కథానాయికగా రాణిస్తున్న సమయంలో ఇలాంటి రోల్ చేయడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపింది. 2003లో ఈ మూవీ రిలీజ్ అయింది. 'పాపం ప్రతాప్' విషయానికొస్తే.. తిరువీర్ హీరోగా ఎస్పీ దుర్గా నరేశ్ రూపొందించారు. శుక్రవారం విడుదలైన ఈ సినిమా ప్రేక్షకాదరణ పొందింది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA